RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 05 | ఆదివారం 10 - 8 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 05 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 10 SUNDAY AUGUST 2025 PAGES : 8 Rs :2-00




## ఈసీ సంచలనం.. 334 రాజకీయ పార్టీలపై వేటు

- ⇨ గత ఆరేళ్లుగా ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయకపోవడమే కారణం
- ⇨ రిజిస్టర్డ్ చిరునామాల్లోనూ కనిపించని పార్టీ కార్యాలయాలు
- ⇨ ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా ఈసీ కీలక నిర్ణయం
- ⇨ తాజా చర్యతో 2,520కి తగ్గిన గుర్తింపు లేని పార్టీల సంఖ్య
- ⇨ దేశంలో 6 జాతీయ, 67 రాష్ట్ర పార్టీలు ఉన్నాయని వెల్లడి




న్యూఢిల్లీ : దేశంలోని రాజకీయ వ్యవస్థ ప్రక్షాళన దిశగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. గత ఆరేళ్లుగా కనీసం ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయని, క్రియారహితంగా ఉన్న 334 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు శనివారం అధికారి కంగా ప్రకటించింది. కేవలం కాగితాలకే పరిమితమైన ఈ పార్టీలపై వేటు వేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచాలని ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, రిజిస్టర్ అయిన పార్టీలు క్రమం తప్పకుండా ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే, 2019 నుంచి ఇప్పటివరకు ఈ 334 పార్టీలు ఏ ఎన్నికలోనూ తమ అభ్యర్థులను నిలబెట్టలేదు. అంతేకాకుండా, ఈ పార్టీలు రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన చిరునామాలలో వాటి కార్యాలయాలు భౌతికంగా లేవని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని ఈసీ స్పష్టం చేసింది. ఈ రెండు కీలక నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకే వాటి గుర్తింపును రద్దు చేసినట్లు వివరించింది.ఈ ప్రక్షాళన చర్యకు ముందు దేశంలో మొత్తం 2,854 రిజిస్టర్డ్ గుర్తింపు లేని పార్టీలు ఉండేవి. తాజా నిర్ణయంతో 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2,520కి తగ్గింది. ఈ చర్య దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నమోదైన పార్టీలకు వర్తిస్తుంది.అయితే, ఈ నిర్ణయం కేవలం గుర్తింపు లేని, క్రియారహితంగా ఉన్న పార్టీలకు మాత్రమే వర్తిస్తుందని ఈసీ తెలిపింది. ప్రస్తుతం దేశంలో చురుకుగా ఉన్న 6 జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర స్థాయి పార్టీల కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. ఎన్నికల వ్యవస్థలో జవాబుదారీతనం పెంచేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలు కొనసాగుతాయని ఎన్నికల సంఘం వర్గాలు సూచించాయి.

### ఇది దేవుడు సృష్టించిన అద్భుతం...

## మళ్లీ జన్మంటూ ఉంటే ఇక్కడే పుడతా: సీఎం చంద్రబాబు

- ⇨ ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాడేరులో సీఎం చంద్రబాబు పర్యటన
- ⇨ గిరిజనుల ఉద్యోగ రిజర్వేషన్లపై జీవో 3ను పునరుద్ధరిస్తామని కీలక ప్రకటన
- ⇨ ఏజెన్సీలో రోడ్లు, తాగునీటి కోసం వేల కోట్ల నిధులు మంజూరు
- ⇨ గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుకు నిర్ణయం
- ⇨ గత ప్రభుత్వ వైఫల్యం వల్లే జీవో 3 రద్దయిందని విమర్శ
- ⇨ అరకు కాఫీ, పసుపు వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ కల్పిస్తామని వెల్లడి



అమరావతి: గిరిజనుల అభివృద్ధి రాష్ట్ర సమగ్ర వికాసానికి కీలకమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని లగిశపల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి భారీ ప్యాకేజీ ప్రకటించారు. ఏజెన్సీ సమగ్రాభివృద్ధికి, గిరిజనుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పాడేరులో జరిగిన సభలో ప్రసంగించిన ఆయన, గిరిజనుల చిరకాల ఆకాంక్ష అయిన ఉపాధ్యాయ ఉద్యోగాల్లో 100 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నంబర్ 3ను పునరుద్ధరించే బాధ్యత తనదేనని ఉద్ఘాటించారు.ఏజెన్సీ ప్రాంతాలను దేవుడు సృష్టించిన అద్భుతంగా అభివర్ణించిన చంద్రబాబు, ఇక్కడి స్వచ్ఛమైన కొండలు, సహజసిద్ధమైన ప్రజల మనస్తత్వం తనను ఆకర్షించాయని తెలిపారు. "మళ్లీ జన్మ ఉంటే ఈ ఏజెన్సీలోనే పుట్టాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. గిరిజనుల సహజ నైపుణ్యం, సామర్థ్యాలను ప్రశంసిస్తూ, వారి అభివృద్ధి ద్వారానే రాష్ట్రం సంపూర్ణ వికాసం సాధ్యమని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడిగా ఎన్టీఆర్‌ను గుర్తు చేస్తూ, ఆ దిశగా తమ ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని చంద్రబాబు తెలిపారు.ఏజెన్సీలోని 1,483 గిరిజన గూడేలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు రూ. 2,850 కోట్లు మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రకటించారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ పరిశుభ్రమైన తాగునీరు అందిస్తామని, దీని కోసం రూ. 220 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరిచేందుకు రూ. 482 కోట్ల వ్యయంతో ఐదు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు పాడేరు, రంపచోడవరం, శ్రీశైలం ఐటీడీఏల పరిధిలోనూ ఆసుపత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.జీవో నంబర్ 3 రద్దు కావడానికి గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. తమ హయాంలో గిరిజన యువతకు న్యాయం చేసేందుకు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ఆధారంగా జీవో తెచ్చామని, కానీ గత ప్రభుత్వం కోర్టులో సరిగ్గా వాదనలు వినిపించలేకపోయిందని విమర్శించారు. న్యాయపరమైన అంశాలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా ఈ జీవోను పునరుద్ధరించి గిరిజనులకు న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఏజెన్సీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా బ్రాండింగ్ కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు. కాఫీ, మిరియాలు, పసుపు వంటి ఆర్గానిక్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి ధర లభించేలా చూస్తామన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల ఆదాయం వచ్చేలా ప్రత్యేక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. టూరిజం హబ్‌గా ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, యువతకు ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటివి ఇప్పటికే అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం తనకు రెండు కళ్ల వంటివని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని చంద్రబాబు స్పష్టం చేశారు.

## బెంగళూరులో 3 వందే భారత్ రైళ్లు ప్రారంభించనున్న ప్రధాని మోదీ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాడు కర్ణాటక రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన బెంగళూరు నగర వాసులకు ఒకే రోజు రెండు కీలకమైన కానుకలు అందించనున్నారు. నగరంలో అత్యంత కీలకమైన మెట్రో ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు, మూడు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పచ్చజెండా ఊపి ప్రారంభించనున్నారు. వివరాల్లోకి వెళితే, ఆదివారం ఉదయం 11 గంటలకు బెంగళూరులోని కేఎస్ఆర్ రైల్వే స్టేషన్‌లో ప్రధాని మోదీ 3 వందే భారత్ రైళ్లను ప్రారంభిస్తారు. వీటిలో బెంగళూరు–బెళగావి, అమృత్‌సర్–శ్రీ మాతా వైష్ణో దేవి కాత్రా, నాగ్‌పూర్ (అజ్ని)–పుణె మార్గాల్లో నడిచే రైళ్లు ఉన్నాయి. దాంతో, కర్ణాటక రాష్ట్రం నుంచి నడిచే వందే భారత్ రైళ్ల సంఖ్య 11కి పెరిగింది. అంతేకాదు... బెంగళూరు–బెళగావి మధ్య ప్రీమియం రైలు సేవలకు సంబంధించి ప్రజల చిరకాల డిమాండ్ నెరవేరనుంది. ఈ కొత్త రైలుతో ఇరు నగరాల మధ్య ప్రయాణ సమయం దాదాపు గంట వరకు తగ్గనుంది. ఈ రైలు ఉదయం 5:20 గంటలకు బెళగావిలో బయలుదేరి మధ్యాహ్నం 1:50 గంటలకు కేఎస్ఆర్ బెంగళూరుకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 2:20 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి రాత్రి 10:40 గంటలకు బెళగావికి చేరుకుంటుంది. ఏసీ చైర్ కార్ టికెట్ ధర రూ. 1,575 కాగా, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ ధర రూ. 2,905గా ఉంది.రైళ్ల ప్రారంభోత్సవం అనంతరం, మధ్యాహ్నం 1 గంటకు ప్రధాని మోదీ పట్టణ కనెక్టివిటీ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తారు. బెంగళూరు మెట్రో రెండో దశలో భాగంగా నిర్మించిన 'ఎల్లో లైన్'ను ఆయన జాతికి అంకితం చేస్తారు. సుమారు రూ. 7,160 కోట్ల వ్యయంతో, 19 కిలోమీటర్ల పొడవున 16 స్టేషన్లతో ఈ మార్గాన్ని నిర్మించారు. ఆర్వీ రోడ్ నుంచి ఎలక్ట్రానిక్ సిటీ మీదుగా బొమ్మసంద్ర వరకు ఈ లైన్ అందుబాటులోకి వస్తుంది. ఈ లైన్ ప్రారంభంతో బెంగళూరులో మొత్తం మెట్రో నెట్‌వర్క్ 96 కిలోమీటర్లకు పైగా విస్తరించనుంది.

### నాతో ఏ సంబంధం లేకపోయినా...

## రాఖీ పండుగ రోజున షర్మిల భావోద్వేగం



అమరావతి అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల మధ్య అనుబంధానికి, ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్ అని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అన్నారు. రాష్ట్రంలోని ప్రతి అన్నకు, ప్రతి తమ్ముడికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని బంధాలకన్నా రక్త సంబంధం గొప్పదని... తనతో రక్త సంబంధం లేకపోయినా... వైఎస్సార్ అనే మూడక్షరాల అనుబంధాన్ని సంబంధంగా ఏర్పరుచుకుని తనను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ప్రతి అన్న, ప్రతి తమ్ముడు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో సుఖంగా ఉండాలని కోరుకుంటున్నానని చెప్పారు.

## ఎన్నికలు సజావుగా జరిగితే వైకాపా గెలవదు: ప్రత్తిపాటి



కడప: ఎన్నికలు సజావుగా జరిగితే పులివెందులలో వైకాపా గెలవదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈ నెల 12న జరగనున్న ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ.. పులివెందులలో గతంలో ఎప్పుడూ స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి లేదన్నారు. రౌడీ మూకలను తరిమికొట్టేందుకు పులివెందుల ప్రజలు సిద్ధమయ్యా రన్నారు. ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధిలో దేశానికే చంద్రబాబు రోల్‌మోడల్ అని, సూపర్–6 పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు.

## రాఖీ పండుగ అంటే కేవలం ఒక దారం కాదు: పవన్ కళ్యాణ్



అమరావతి: రాఖీ పండుగ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములకు మధ్య అనుబంధాన్ని చూపే వేడుక రాఖీ పౌర్ణమి అని ఆయన చెప్పారు. రాఖీ అంటే కేవలం ఒక దారం కాదని... అది మన మధ్య అనుబంధాలకు భావోద్వేగాల సంకేతమని పేర్కొన్నారు. మహిళలకు మేలు చేయడానికి తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యతను ఇస్తోందని పవన్ తెలిపారు. తల్లికి వందనం, దీపం–2 పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఆగస్ట్ 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. ప్రజాజీవితంలో తాను వేసే అడుగుల్లో ఆడపడుచులకు ఎప్పుడూ అండగా నిలుస్తానని చెప్పుకొచ్చారు. తాను ఎప్పుడూ మహిళల అభివృద్ధి కోసం ఆలోచిస్తుంటానని చెప్పారు.

### టీడీపీకి పట్టం కట్టేందుకు..

## పులివెందుల ప్రజలు సిద్ధంగా ఉన్నారు: పార్థసారథి




అమరావతి: పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని మంత్రి పార్థసారథి ధీమా వ్యక్తం చేశారు. పులివెందుల ప్రజల నుంచి టీడీపీకి మంచి ఆదరణ లభిస్తోందని చెప్పారు. వైసీపీ హయాంలో అంతులేని అవినీతి, అక్రమాలు జరిగాయని... దీంతో పులివెందుల ప్రజలు టీడీపీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పట్ల విజన్ కనిపించలేదని... బటన్ నొక్కాం, పని అయిపోయింది అనుకున్నారని పార్థసారథి ఎద్దేవా చేశారు. రైతు భరోసా ఇచ్చామని చెప్పి రైతులను మోసం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించలేదని విమర్శించారు. జగన్ తన సొంత నియోజకవర్గం పులివెందులలో కూడా చెరువులు నింపలేకపోయారని ఎద్దేవా చేశారు. పులివెందులలో గృహ నిర్మాణం కూడా దారుణంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాయలసీమలో స్టీల్ ప్లాంట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని చెప్పారు.

## రాహుల్ ఆరోపణలపై ఈసీ దర్యాప్తు చేయాలి : శరద్ పవార్

న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో చేసిన ఆరోపణలపై ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు శరద్ పవార్ స్పందించారు.ఓట్ల దొంగతనంపై రాహుల్ ఇచ్చిన ప్రజెంటేషన్ గురించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత సరైన ఆధారాలతోనే ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నిస్తున్నారన్నారు. ఈవిషయాన్ని పరిశీలించి దర్యాప్తు చేయాల్సిన బాధ్యత ఈసీపై ఉందన్నారు. మహారాష్ట్రలో ఎన్నికలకు ముందు ప్రతిపక్ష మహావికాస్ అఘాడి మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా రాహుల్ అడిగే ప్రశ్నలకు ఈసీ సమాధానం చెప్పి తీరాలని అన్నారు.ఇండియా కూటమి నేతలకు రాహుల్ ఏర్పాటుచేసిన ప్రజెంటేషన్ కార్యక్రమానికి హాజరైన శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే చివరి వరసలో కూర్చోవడాన్ని కూడా భాజపా వివాదంగా మార్చాలని చూస్తోందని మండిపడ్డారు. ప్రజెంటేషన్ సమయంలో టీవీ స్క్రీన్ సరిగ్గా కనిపిస్తుందనే ఆలోచనతో తాను, ఫరూఖ్ అబ్దుల్లా, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా వెనక వరుసలోనే కూర్చున్నామని అన్నారు. ఇందులో వివాదం చేసే విషయం ఏముందని ప్రశ్నించారు. మరోవైపు సెప్టెంబర్ 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికపై ఇండియా కూటమి నేతలు ఇంకా ఓ అభిప్రాయానికి రాలేదని వెల్లడించారు.



**భాజపా కూటమితో కలిసే ప్రసక్తే లేదు**

మహారాష్ట్ర రాజకీయాల్లో పవార్, ఠాక్రేల పేర్లకు ఉన్న ప్రాధాన్యం గురించి తెలిసిందే. ఇటీవల ఠాక్రే సోదరులు తిరిగి కలుసుకున్నట్లే.. ఎన్సీపీ (ఎస్పీ) అధ్యక్షుడు శరద్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత అజిత్ పవార్ తో చేతులు కలపనున్నారని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ముంబయిలో పవార్ కుటుంబానికి సంబంధించిన కార్యక్రమంలో ఇరువురు నేతలు కలిసి పాల్గొనడంతో ఈ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై శరద్ పవార్ స్పందిస్తూ.. అవన్నీ తప్పుడు ప్రచారాలని తోసిపుచ్చారు. భాజపా నేతృత్వంలోని కూటమికి తాను ఎప్పటికీ మద్దతివ్వనని స్పష్టం చేశారు.

# శారీరక మానసిక ఉల్లాసానికి కరాటే దోహదం



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 09 : విద్యార్థులు నిత్య జీవితంలో క్రమశిక్షణతో పాటు జ్ఞాన సముపార్జనకు మానసికంగా, శారీరకంగా కదులుతూ ఉండాలని ఏపీ స్టేట్ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు లూథర్ మిల్టన్ శాస్త్రి అన్నారు. బాపట్ల విజయలక్ష్మిపురం లోని రోటరీ క్లబ్ కళ్యాణ మండపంలో వై ఎన్ ఆర్ మార్షల్ అకాడమీ( బాపట్ల) ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కరాటే బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామినేషన్స్ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు వై ఎన్ ఆర్ మార్షల్ అకాడమీ డైరెక్టర్ యర్ర. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. బాపట్ల స్టూడెంట్స్ ఇంటలెక్చువల్ ఫోరం నిర్వాహకులు పిన్ని బోయిన శ్రీమన్నారాయణ సభా నిర్వహణ చేశారు. సభలో లూథర్ మిల్టన్ శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు శారీరక దారుఢ్యం పెంచుకోవడం తో పాటు రక్షణ కోసం కరాటే లో నైపుణ్యం పెంచుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని కోరారు. గౌరవ అతిథిగా పాల్గొన్న బాపట్ల రోటరీ క్లబ్ అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ కరాటేలో గత 40 సంవత్సరాలు గా విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇస్తూ ఎర్ర నాగేశ్వరరావు తన జీవితాన్ని కరాటే లో అంకితం చేశారన్నారు. రాష్ట్ర, దేశ స్థాయిలో ఎంతోమందిని కరాటేలో ఆణిముత్యాలు గా తీర్చిదిద్దిన ఘనత నాగేశ్వరావు కు దక్కుతుందని అభినందించారు. ఇంటర్నేషనల్ అథ్లెటిక్ క్రీడాకారుడు షేక్ నజీర్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండాలని కోరారు. భవిష్యత్తులో క్రీడలతో పాటు, విద్యారంగంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రముఖ సీనియర్ ఫైట్ మాస్టర్ శ్రీవల్లి శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న రంగంలో అంకితభావం, కఠోర శ్రమ, క్రమశిక్షణతో ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవటం సులువుతుందన్నారు. అంతకుముందు కరాటే మాస్టర్ నాగేశ్వరరావు విద్యార్థులతో వివిధ విభాగాల్లో నిర్వహించిన ప్రదర్శనలు చూపరులను మంత్రముగ్ధుల్ని చేశాయి. ఈ సందర్భంగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామినేషన్స్ లో ప్రతిభ చూపిన ఐదుగురికి బ్లాక్ బెల్ట్ లు, నలుగురికి బ్లూ , ఇద్దరికీ ఆరంజ్, పదిమందికి ఎల్లో బెల్టులు, సర్టిఫికెట్ల లను సభలో పాల్గొన్న ముఖ్య అతిథులు లూథర్ మిల్టన్ శాస్త్రి తదితరులు ప్రధానం చేశారు. సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కరాటే మాస్టర్ నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నాగేశ్వరరావు అతిథులను దుశ్యాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సభలో రోటరీ క్లబ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు, రోటరీ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఫొటోగ్రఫీ పోటీలకు అనూహ్య స్పందన

- ప్రతి ఛాయాచిత్రమూ కళాత్మక సందేశమే: విజేతలను ఎంపిక చేసిన న్యాయనిర్ణేతలు
- ఈ నెల 19న బహుమతుల ప్రదానం లిఫొటోగ్రాఫర్లకు సత్కారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,ఆగస్టు 09రాయల్ జర్నలిజంప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం (ఆగస్టు 19) సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలకు ఫొటోగ్రాఫర్ల నుంచి అనూహ్య స్పందన లభించిందని, అత్యుత్తమ ఛాయాచిత్రాలతో ఎంట్రీలు పంపడం, ఫొటోగ్రాఫర్ల కళాత్మక ప్రతిభకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఫొటోగ్రఫీ పోటీలకు వచ్చిన ఎంట్రీల్లో విజేతలను నిర్ణయించేందుకు న్యాయ నిర్ణేతల బృందం శనివారం విజయవాడ రాష్ట్ర ప్రభుత్వ అతిథిగృహంలో ఎంట్రీలను పరిశీలించి, అనంతరం విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఫొటోలను పరిశీలించేందుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లను మరింత ప్రోత్సహించి వారిలో ప్రతిభను వెలికితీసేందుకు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫొటోగ్రఫీ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో మొదటి విభాగం కింద జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర/స్వచ్ఛ ఎన్‌టీఆర్, యోగాంధ్ర అంశాలకు సంబంధించి ఫొటో ఎంట్రీలు పంపారన్నారు. రెండో



విభాగంలో తల్లికి వందనం/విద్య, ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం - 2 ఉన్నాయని, మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో ఎంట్రీలను పంపారన్నారు. ఎంట్రీలకు వచ్చిన ప్రతి చిత్రం ఫొటోగ్రాఫర్ల కళాత్మకతను స్పృశిస్తోందన్నారు. ఈరోజు ఆరుగురు సభ్యులతో కూడిన న్యాయనిర్ణేతల బృందం ఎంట్రీలను పరిశీలించి ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులకు విజేతలను నిర్ణయించేందుకు ఫొటోలను పరిశీలించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. విజేతలకు ప్రతి విభాగంలో ప్రథమ (రూ. 10 వేలు), ద్వితీయ (రూ. 7,000), తృతీయ (రూ. 4 వేలు) బహుమతులతో పాటు రూ. 2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామన్నారు. ఈ నెల 19వ తేదీన ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఫొటో గ్రాఫర్లను సత్కరించి బహుమ తులను ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. న్యాయ నిర్ణేతల బృందంలో సభ్యులైన ఐ అండ్ పీఆర్ అధికారి కె.రవి, అంతర్జాతీయ ఫొటో జర్నలిస్టు, హిందూ రిటైర్డ్ ఫొటోగ్రాఫర్ సీహెచ్ విజయభాస్కర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ అసోసియేటెడ్ ప్రొఫెసర్ శ్రీమతి జి.అనిత, ఎఫ్ఆర్‌పీఎస్ జాతీయ అవార్డు ఫొటో జర్నలిస్టు టి.శ్రీనివాసరెడ్డి, విజయవాడ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రవికుమార్, ఆంధ్రజ్యోతి మాజీ సీనియర్ ఫొటో జర్నలిస్టు డి.సీతారాంలు అత్యుత్తమ చిత్రాలను ఎంపికతో విజేతలను నిర్ణయించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.

# ఆదివాసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 09 : ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా శనివారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఇ.టి.సి హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి సందర్భంగా ఒక సోదరి,ఆదివాసీలు ఆప్యాయంగా అన్నా అని పిలుస్తూ ఎమ్మెల్యే కి రాఖీ కట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



సందర్భంగా ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఆదివాసుల సాంస్కృతిక జీవనాన్ని, హక్కులను పరిరక్షించాలనే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి నిర్ణయంతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు9న ప్రతీ ఏటా జరుపుకుంటున్నామని అన్నారు.ప్రజల కోసం పోరాటాలు చేసే వాళ్లు చరిత్రలో నిలిచిపోతారు.. ఏకలవ్యుడు, అల్లూరి, వెన్నెలకంటి స్ఫూర్తితో ముందుకెళ్లాలని అన్నారు . ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు, నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచే జీవనశైలి ఆదివాసుల సొంతం అని అన్నారు . కూటమి ప్రభుత్వంలో ఆదివాసీల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం నిత్యం కృషిచేస్తుందని అన్నారు. ఆదివాసీ కళలు, జీవన విధానాన్ని కాపాడుకుంటేనే మన ఉనికిని కాపాడుకున్న వాళ్ళమవుతామన్నారు. ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో , ఆదివాసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత శిక్షణ కాదు.. మహిళల ఆర్థిక రక్షణ

- కుట్టుశిక్షణతో కుటుంబాలకు ఆర్థిక దన్ను
- శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ
- నియోజకవర్గంలో 420 మందికి ఉచిత శిక్షణ
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానితో కలిసి ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాల ప్రారంభం



గుంటూరు,ఆగస్టు 09 రాయల్ జర్నలిజం మహిళల జీవనోపాధి మెరుగుపరిచి, ఆర్థికాభివృద్ధికి బాటలు పరుస్తున్నామని, ఇది కేవలం కుట్టుశిక్షణ మాత్రమే కాదని, వారి జీవితాలకు రక్షణ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో లాల్ జాన్ బాషా షాదీఖానా, క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్, జానీ కాలనీలో ఎలిమెంటరీ పాఠశాల్లో ఏర్పాటు చేసిన కుట్టుశిక్షణ కార్యక్రమాన్ని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రతి పుట్టు శిక్షణ ప్రతి కేంద్రంలో ఉదయం 70 మంది, సాయంత్రం 70 మంది చొప్పున మొత్తం 420 మందికి శిక్షణ అందిస్తున్నామని వెల్లడిం చారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళలను మహరాణులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో అడుగులు వేస్తున్నామని తెలిపారు. డ్వాక్రా సంఘాలకు రుణాలిచ్చి వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుప రుస్తున్నామని చెప్పారు. ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది మహిళలు తమ కుటుంబాలను చక్కదిద్దుకునే అవకాశం కల్పిస్తున్నా మన్నారు. 90 రోజుల శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తామని, తద్వారా వారి కాళ్లపై నిలదొక్కుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. వెనుకబడిన వర్గాల మహిళకు ప్రాధాన్యమిచ్చామని, వారి కుటుంబాలకు వెన్నుదన్నులా నిలుస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధికి, సంక్షేమానికి సమాన స్థాయిలో ప్రాధాన్య మిస్తున్నారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబ పరిస్థితి మెరుగుపడుతుందని చెప్పారు. కుటుంబంలో మహిళ ఆదాయం వారి జీవితాలను మారుస్తుందని, పిల్లల ఉజ్వల భవితను బాటలు పరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజా మాస్టర్, చిట్టాబత్తిని చిట్టిబాబు, డిప్యూటీ మేయర్ సజీలా,%జుశ% డిప్యూటీ మేయర్ గౌస్, కార్పొరేటర్స్ చీష్టి, యల్లావుల అశోక్, మీరావాలి, డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ సలీం, క్లస్టర్ ఇంచార్జ్ హాఫీజ్, %బూా% జాదా, అన్వర్, ఫహీముల్లా, ముక్రం, బాబు, ఖాసిం, యాసీన్, సాదిక్, రిజ్వాన్, ప్రతాప్, సమద్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం



రాయల్ జర్నలిజం(బాపట్ల) ఆగష్టు 09 : బాపట్ల పట్టణంలోని కొబ్బరి బొండాల వ్యాపారులతో పాటు వివిధ రంగాల చిరు వ్యాపారులు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తో పాటు తాగి పడేసిన కొబ్బరి బోండాలను ముక్కలుగా చేయడంతో పాటు, కుళ్లిపోయిన కూరగాయలు, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, నిల్వ ఉంచ కుండా పరిశుభ్రత చేసుకోవాలంటూ కొబ్బరి బోండాల వ్యాపారులకు శనివారం బాపట్ల ఆర్ డి ఓ గ్లోరియా క్లాస్ పీకారు. సీజనల్ వ్యాధులు ప్రబిలే అవకాశాలు ఉన్న నేపథ్యంలో చిరు వ్యాపారాలు చేసే ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కొబ్బరి బొండాలను బొండాలుగా పడేయడం ద్వారా దోమలు ఉత్పత్తి చెందే అవకాశాలు ఉన్నాయని తాగి పడేసిన కొబ్బరి బొండాలను ముక్కలుగా వేరువేరుగా చేయాలన్నారు. అధికారుల నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా తాగే నీటిని కాచి చల్లార్చిన తర్వాత తాగాలని, ఏదైనా చిన్నపాటి అనారోగ్య సమస్య వస్తే తక్షణమే వైద్యులను సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో ఆర్ఎంపీలు గా వైద్యం అందించే వారి వద్ద వైద్యం పొందకుండా వైద్యశాలకు వెళ్లి వైద్యుల ద్వారా నే వైద్య సేవలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సలీమా, ఎంపీడీవో బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రోటరీ క్లబ్బుల ఏర్పాటు పై దృష్టి సారించండి :బ్లూస్టార్ రవి



కాకినాడ ఆగస్టు 09 : స్థానిక రోటరీ ఎస్ఎంఎస్ రోటరీ హాల్లో జరిగిన రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశంలో రోటరీ డిస్ట్రిక్ట్ ఫాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ మరియు డిస్ట్రిక్ట్ చైర్మన్ న్యూ క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్ తంబాబత్తుల రవి ముఖ్య అతిథిగా పాల్గొనిప్రసంగించారు. ఈ సమావేశం లో రవి మాట్లాడుతూ రోటరీ సభ్యత్వాలు పెరగాలని కొత్త క్లబ్బులు ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్త క్లబ్లు ఏర్పాటు చేయడం వల్ల సర్వీసులు మరింత పెరుగుతుందని, ఒక చెయ్యికి 100 చేతులు కలుస్తాయని చెప్పారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి డిస్ట్రిక్ట్ ట్రైనర్ పుష ఆధ్వర్యంలో అద్భుతమైన శిక్షణా కార్యక్రమాలు జరిగాయని చెప్పి అంతటి శిక్షణ పొందిన ప్రెసిడెంట్ మరియు సెక్రటరీస్ అందరూ అద్భుతమైన కొత్త క్లబ్స్ ఏర్పాటు చేయడం సముచితం అని నొక్కి చెప్పారు. 10 సంవత్సరాలు ఎక్స్పీరియన్స్ ఉన్న ప్రతి క్లబ్ ఒక క్రొత్త రోటరీ క్లబ్ ని ఏర్పాటు చేయాలని, రెండు రోట్రాక్ట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, మూడు ఇంట్రాక్ట్ క్లబ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. దీనికి వైస్ ప్రెసిడెంట్ మాజేటి పవన్ ట్రెజరర్ ఉదయ్ క్లబ్ మెంబర్షిప్ చైర్మన్ చోడిశెట్టి పద్ద రాజా జాయింట్ సెక్రెటరీ సత్తి రవి రెడ్డి వేదికపై ఆసీనులయ్యారు ఇతర క్లబ్ నుండి ఆకెళ్ళ ప్రసాద్ , జెట్టి పాండురంగారావు ,స్మార్ట్ సిటీ ప్రెసిడెంట్ శేఖర్ , సెక్రెటరీ శ్రీకాంత్, నల్లమిల్లి మాచారెడ్డి ,భూపేంద్ర డి ఫరెక్ ,వి .ఆనంద్, శ్రీధర్ ,చిరం జీవి రెడ్డి, నరహరిశెట్టి రవికృష్ణ, శామ్యూల్ ,డాక్టర్ గొడవర్తి సత్యమూర్తి, నేతి నాగేశ్వరరావు, పరశురాం, వేముగంటి రామ నరసింహ రావు, డాక్టర్ వై వి పరశురామ్, యాతగిరి మద్వేష్ తదితరులు పాల్గొన్నారు . తంబాభక్తులు రవి చేసిన సూచనలకు మంచి సిద్ధాంతాలకు క్లబ్ నెంబర్లు ఇతర క్లబ్ ప్రెసిడెంట్ కలిపి రవి ని ఘనంగా సన్మానం చేశారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

# సర్టిఫికెట్స్, పాసుపోర్టు పోయినవి

తాళ్లరేవు ఆగస్టు 09 : నా పేరు మార్త రవికుమార్ మా ఊరు పశులంక గ్రామం అంబటి వారి పేట నేను పనిమీద ముమ్మిడివరం వెళుతుండగా ఆటోలో నా బ్యాగ్ మిస్ అయినది అందులో నాకు ముఖ్యమైన సర్టిఫికెట్లు నా పాస్పోర్ట్ ఉన్నది ఎవరికైనా దొరికినట్లయితే నా నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేస్తారని కోరుచున్నాము. ఫోన్ నెంబర్. 9989272240

# గీత కార్మికుల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం నిరంతర కృషి

## శాసనసభ్యులు వనమాడి కొండబాబు



కాకినాడ ఆగస్టు 09 : గీత కార్మికుల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని మద్యం పాలసీలో గీత కార్మికులకు 10% అమలు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. గీత కార్మికులకు మద్యం పాలసీలో 10 % కేటాయించడంపై కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ శనివారం సభ్యులు స్వగృహం జగన్నాధపురం నందు కాకినాడ నగర శెట్టిబలిజ %ఁ% గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కష్టాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారిలో గౌడలు గీత ముందంజలో ఉంటారని, రాష్ట్రంలో 3,534 కల్లు గీత సహకార సమాఖ్యల్లో 1.06 లక్షల మంది కల్లుగీత కార్మికులు ఉన్నారని, వీరికి ఆర్థికంగా చేయూతనివ్వడం కోసం ప్రత్యేక ఫెడరేషన్ను ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే చెందుతుందని, 2018-19 లో కల్లుగీత కార్మికులకు ఆర్థిక చేయూత కోసం టీడీపీ ప్రభుత్వం రూ.70 కోట్ల బడ్జెట్‌కేటాయించిందిని, 15 మంది సభ్యులతో గ్రూప్ ఏర్పాటు చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి 50శాతం సబ్సిడీతో రూ.30 లక్షల వరకు రుణాలిచ్చి సొంత కాళ్లపై నిలబడేలా చేసిందిని, 50 సంవత్సరాలు దాటిన గీత కార్మికుడికి రూ.2 వేల పింఛన్ అందించిందిని, ప్రతి ఐదేళ్లకోసారి కల్లు పాలసీని పునరుద్దరించేలా ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలోని 1.06 లక్షల గీత కార్మికులకు ఏటా రూ.3.43 కోట్ల లబ్ది కలుగుతోందిని, కల్లు తీసే సమయంలో చెట్టు మీద నుంచి పడి గాయపడి అంగవైకల్యం ఏర్పడిన గీత కార్మికులకు వయస్సుతో నిమిత్తం లేకుండా వికలాంగులకు అందజేసే విధంగా పెన్షన్ అందించడం జరుగుతుందని, గీత కర్షికుడు చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5 లక్షల మేర బీమా అందించడం జరుగుతుందని, జాతీయ ఉపాధి హామీ పథకం కింద చెరువులు, కాలువల గట్ల మీద తాటి, ఈత చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించి ఉపాధి అవకాశాలు మెరుగుపడదేలా చేయడం జరిగిందని, ఆదరణ పథం కింద గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలతో పాటు చెట్లు ఎక్కడానికి యంత్రాలను అందించడం జరిగిందని, గత వైసిపి ప్రభుత్వంగీత కార్మికులను నమ్మించి ద్రోహం చేసిందనికల్లుగీత పాలసీని జీఓ.నెం.693 ద్వారా గీత కార్మికులను అణచివేసేలా జగన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరించిందిని, నూతన కల్లుగీత పాలసీ పేరుతో గీత కార్మికులను అణచివేసేలా వ్యవహరించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజి గౌడ నాయకులు పెంకే శ్రీనివాస బాబా, చొల్లంగి వీరబాబు, ఒమ్మి బాలాజీ, పాలిక నాని, మేడిశెట్టి చిన్ని, వాసంశెట్టి చిట్టప్ప, లూటుకుర్తి మోహన్, నురుకుర్తి సాయి, ఆనసూరు చిన్న, పాలిక సాయి సూర్య, ఆనసూరి ఏసు, ఎలుకట్ల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సానా సతీష్ బాబు కార్యాలయంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



కాకినాడ ఆగస్టు 09 : అన్నా%-%చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా, "నీ కోసం నేనున్నాను" అనే భరోసాను కలిగించే శుభసందర్భమే రాఖీ పర్వదినమని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా, కాకినాడ ఎంపీ కార్యాలయానికి రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి దంపతులు విచ్చేశారు. ఈ సందర్భంగా పిల్లి అనంతలక్ష్మి ఎంపీ సానా సతీష్ బాబుకు రాఖీ కట్టారు. అనంతరం ఎంపీ వారిని ఘనంగా సత్కరించారు. అలాగే ఎం.యల్.సి శ్రీమతి కర్రీ పద్మశ్రీ, క్రిస్టియన్ సిస్టర్స్, పలువురు మహిళలు, బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయానికి చెందిన సోదరీమణులు ఎంపీ కార్యాలయానికి వచ్చి రాఖీ కట్టి, రక్షాబంధన్ పండుగను జరుపుకున్నారు. వారికి ఎంపీ సానా సతీష్ బాబు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ, "మీ అందరికీ నేను అన్నగా ఎల్లప్పుడూ రక్షణ కల్పించడం, బాధ్యత వహించడం నా కర్తవ్యం" అని అన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా - ముఖ్యమంత్రి సహాయ నిధి

## వైద్య చికిత్స నిమిత్తం మంజూరి అయిన సి ఎం ఆర్ ఎఫ్ చెక్ లు పంపిణీ చేసిన వనమాడి కొండబాబు



కాకినాడ ఆగస్టు 09 : పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్స చేసుకున్న ప్రతి పేద కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటు అందించడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారం శాసనసభ్యులు స్వగృహం నందు నిర్వహించిన కార్యక్రమంలో 12 లబ్ధిదారులకు సుమారు 18.50 లక్షల చెక్ లను బాధిత కుటుంబాలకు కొండబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద కుటుంబాల ఆర్థిక తోడ్పాటు కు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, ఆరోగ్యరంగాన్ని నూతన దిశగా నడిపిస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్స పొందిన బాధితులకు సహాయంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా నేరుగా ఆర్థిక సాయం అందించడం, పేద ప్రజలకు ఊరటనిస్తోందని, పేద కుటుంబాలపై ఆర్థిక భారం పడుకోకూడదని సదుద్దేశంతో దరఖాస్తు చేసుకున్న వెంటనే నిధులు మంజూరు చేయడం జరుగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎనిమిరెడ్డి మాలకొండయ్య, ఒమ్మి బాలాజీ, గాది శివ, పప్పు దుర్గా రమేష్, సికోటి అప్పలకొండ, చింతలపూడి రవి, పసగడుగులు శేషగిరిరావు, దండుప్రోలు నాగబాబు, చెక్క శ్రీనివాస్, ఏరిపిల్లి రాము, మూగు రాజు, చోడిపిల్లి సతీష్, పోలిపల్లి జగన్, గొరుసు దుర్గారావు, మాదే ఆంద్రియ, మోస పేతురు, కోడూరి పెద్ద, అమల కంటి బలరాం, బుంగా నాగరాజు, బూడి ప్రకాష్, చింతపిల్లి తాతారావు, తెప్పల రామలింగేశ్వర రావు, చీకోటి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా స్వయం శక్తి పేరున ఉచిత కుట్టు మిషన్ శిక్షణ



కాకినాడ ఆగస్టు 09 : రెడ్డి సంక్షేమ సంఘం కాకినాడ ఆధ్వర్యంలో "మహిళా స్వయం శక్తి" పేరుతో రూపొందించిన ప్రోగ్రాంలో భాగంగా శనివారం ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని కాకినాడ పిండాల చెరువు వెనుక వైయస్సార్ పార్టీ ఆఫీసులో ఘనంగా ప్రారంభించారు. సంఘం అధ్యక్షుడు నల్లమిల్లి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఀసదా సమాజ సేవలో ముందుండే మా కాకినాడ రెడ్డి సంక్షేమ సంఘం ప్రతి ఒక్కరికి ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని "ప్రస్తుత కాలంలో కుటుంబ ఖర్చులు పెరిగిపోవడంతో, మహిళలు స్వయం ఉపాధి ద్వారా భర్తలకు తోడుగా నిలవాల్సిన అవసరం ఉందని అందుకే మహిళలు స్వతంత్రంగా నిలబడేలా ఈ కార్యక్రమం రూపొందించామని మొదటి విడతలో రెండు బ్యాచుల్లో 60 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆసక్తి ఉన్నవారికి త్వరలో మరిన్ని బ్యాచులు కూడా ప్రారంభిస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సంఘం కార్యదర్శి ద్వారంపూడి శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. "రెడ్డి సంక్షేమ సంఘం కేవలం ఒక కులం, ఒక వర్గం, పార్టీల కోసం కాదని సమాజంలోని అందరికీ సేవ చేయడమే మా లక్ష్యం. ఈ రోజు ప్రారంభమైన ఈ శిక్షణా కార్యక్రమం సమాజానికి ఉపయోగకరంగా ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. శిక్షకురాలు త్రివేణి మాట్లాడుతూ ఀ "మహిళలు ఎంత నేర్చుకోవాలనుకుంటే అంత నేర్పడానికి సిద్ధంగా ఉన్నాను. ఇది ఉపాధి అవకాశాలను పెంచే మంచి అవకాశం" అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లమిల్లి మాచారెడ్డి, కర్రి సూర్యనారాయణ రెడ్డి, పులగం రామకృష్ణారెడ్డి, తాడి ఆదిరెడ్డి,సత్తి రాంబాబు రెడ్డి, వెలగల బాలకృష్ణారెడ్డి, మేడపాటి కృష్ణారెడ్డి ( సినీ హీరో), నల్లమిల్లి గంగారెడ్డి, కొవ్వూరి చిరంజీవి రెడ్డి, తేతలి అమర్నాథ్ రెడ్డి, నల్లమిల్లి సత్తిరెడ్డి (తూరంగి), గొలుగూరి దుర్గాప్రసాద్ రెడ్డి,శ్రీ పుష్ప, వనమాడి శ్రీదేవి, త్రివేణి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# వుమెన్ మరియు గర్ల్ మిస్సింగ్ కేసులను స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేసి తక్షణం ట్రేస్ చేయాలి

## కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ ఐపీఎస్







కాకినాడ ఆగస్టు 09 : జగ్గంపేట గ్రామం నకు చెందిన ఒక వివాహిత మహిళ అనామిక ఏజ్ 27 వయసు , మరియు తన 10 ఇయర్స్ కొడుకు, 6 ఇయర్స్ కూతురు తో కలిసి ఆగస్టు 4వ తేదీన ఇంటి నుంచి మిస్ అవ్వడం జరిగింది. దానిపై జగ్గంపేట పోలీస్ స్టేషన్ లో 248/2025 యూ/ఎచ్ విమెన్ మిస్సింగ్, బాయ్ అండ్ గర్ల్ మిస్సింగ్ కేసు గా నమోదు చేయడం జరిగింది. సీఐ వై ఆర్ కె జగ్గంపేట ఎస్ ఐ రఘునందన్ రావు మరియు సిబ్బందితో టీమ్ లను ఏర్పాటు చేసి అనేక రకాలుగా ప్రయత్నించి చివరకు ఈ రోజు ఆమెను మరియు ఇద్దరు పిల్లల లను హైదరాబాద్ లో ట్రేస్ చేయడం జరిగింది. ఆమెను ఆమె బంధువులకు అప్పగించడం జరిగింది.

# ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ జాతీయ ఛాంపియన్ షిప్ -2025, ఆగస్టు 09, శనివారం మ్యాచుల వివరాలు




కాకినాడ ఆగస్టు 09 : ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ జాతీయ ఛాంపియన్ షిప్ -2025 లో భాగంగా శనివారం కాకినాడ క్రీడా మైదానంలోని ఆస్ట్రోటర్స్ హాకీ ఫీల్డ్ లో క్వాటర్ ఫైనల్స్ లో భాగంగా నాలుగు మ్యాచులు జరిగాయి. శనివారం జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచులకు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జోనల్ ఆర్మీ రిక్రూట్మెంట్ అధికారి బ్రిగేడియర్ రాకేష్ శర్మ ఆవాస్తి లు ముఖ్య అతిథులుగా హాజరై మ్యాచులను వీక్షించారు. జార?ండ్ వెర్సెస్ పంజాబ్ జట్ల మధ్య జరిగిన మ్యాచును ప్రారంభించి ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడా స్ఫూర్తిని చాటుతూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

క్వాటర్ ఫైనల్ మ్యాచ్ వివరాలు:

-ఒడిస్సా వెర్సెస్ హర్యానా జట్ల మధ్య జరిగిన మ్యాచులో హర్యానా 4-1 స్కోరుతో విజయం సాధించింది.

-చతిస్గడ్ వెర్సెస్ మధ్యప్రదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఇరుజట్లు 1-1 గోల్స్ నమోదు చేయగా షూట్ అవుట్ లో చతిస్గడ్ 2-1 స్కోరుతో విజయం సాధించింది.

-జార?ండ్ వెర్సెస్ పంజాబ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో జార?ండ్ 3-1 స్కోరుతో విజయం సాధించింది.

-ఉత్తరప్రదేశ్ వెర్సెస్ మహారాష్ట్ర జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఉత్తర ప్రదేశ్ 2-1 స్కోరుతో విజయం సాధించింది.

జిల్లా క్రీడ అభివృద్ధి అధికారి బి. శ్రీనివాస్ కుమార్, రాష్ట్ర హాకీ సంఘ కార్యదర్శి హర్షవర్ధన్, సంయుక్త కార్యదర్శి వి.రవిరాజు, కోశాధికారి పి.తామస్ పీటర్, భవాని శంకర్ ఈ మ్యాచులను పర్యవేక్షించారు.

# హీరో మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా ద్రాక్షారామంలో మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం




కాకినాడ ఆగస్టు 09 : టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని, హైదరాబాద్ గ్రేస్ ఫౌండేషన్, కాకినాడ రోటరీ క్లబ్, కాకినాడ (పవర జంక్షన్) ట్రినిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ద్రాక్షారామంలో ద్రాక్షారామం మార్కెట్ యార్డులో విస్తృత స్థాయిలో మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోరు, గొంతు క్యాన్సర్‌తో పాటు పలు రకాల క్యాన్సర్లకు ఉచితంగా పరీక్షలు చేపట్టారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించి, సమయానికి చికిత్స ప్రారంభించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని వైద్యులు ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. క్యాంపులో ప్రత్యేకంగా, హీరో మహేష్ బాబు స్వయంగా పంపించిన, క్యాన్సర్ బాధితులకు అవసరమైన వ్యాక్సిన్లు ఔషధాలను పంపిణీ చేశారు "ఆరోగ్యమే మహాభాగ్యం. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి. సమయానికి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక ప్రాణాలు కాపాడవచ్చని హీరో మహేష్ బాబు సందేశంలో పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాస్, రోటరీ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్షుడు తడాల బుజ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్య స్ఫూర్తిని పెంపొందిస్తాయని,పల్లె ప్రాంతాల ప్రజలకు ఉచిత పరీక్షలు ఎంతో మేలు చేస్తాయని,మహేష్ బాబు వంటి ప్రముఖులు ముందుకు రావడం మరింత మందిలో అవగాహన పెంచుతుందని అభిప్రాయపడ్డారు. ఈ క్యాంపు సమన్వయ కర్త రిక్కీ గూటం మాట్లాడుతూ, ద్రాక్షారామం పరిసర ప్రాంతాల నుండి వందలాది మంది మహిళలు,పురుషులు శిబిరాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. అవసరమైన వారికి తక్షణ వైద్య సలహాలు, రిఫరల్ లేఖలు కూడా అందించారని చెప్పారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగిస్తామని నిర్వాహకులు హామీ ఇచ్చారు.

# తిరుమల శ్రీ వారి దర్శనానికి వెళ్తుంటే ఇలా జరిగిందేంటి.. అయ్యో పాపం ఆ ముగ్గురు

అమరావతి : ప్రకాశం జిల్లాలో వరుస రోడ్డు ప్రమాదాలు విషాదం నింపాయి. ఉలవపాడు మండలం చాకిచెర్ల వద్ద జరిగిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందగా, ఏడుగురికి గాయాలయ్యాయి. వీరు తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. మరోవైపు సింగరాయకొండలో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనలపై మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉలవపాడు మండలం చాకిచెర్ల దగ్గర వ్యాన్‌ను లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చనిపోయారు.. మరో ఏడుగురికి తీవ్ర గాయాలు కాగా దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని చెబుతున్నారు డాక్టర్లు. తీవ్రంగా గాయపడినవారిని మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. వీరంతా పల్నాడు జిల్లా పిడుగురాళ్ల నుంచి తిరుమల శ్రీవారి దర్శనం కోసం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చనిపోవడంతో తీవ్ర విషాదం వెంటాడింది.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ప్రకాశం జిల్లా చాకిచెర్ల వద్ద రోడ్డు ప్రమాదంపై మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి మృతి బాధాకరమన్నారు. దైవ దర్శనానికి వెళ్తూ ప్రాణాలను కోల్పోవడం మనసును తీవ్రంగా కలచివేసిందని.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం కనుమళ్ల సమీపంలోని నేషనల్ హైవేపై శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. టంగుటూరు మండలం వెలగపూడికి చెందిన సింగయ్య హైదరాబాద్ వెళ్లేందుకు బయల్దేరాడు. రాత్రి 10 గంటల సమయంలో కనుమళ్ల దగ్గరకు వచ్చాడు. రోడ్డు దాటే సమయంలో ఒంగోలు వైపు నుంచి కర్ణాటక వెళ్తున్న ఆర్టీసీ బస్సు అతడ్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో సింగయ్య ఎగిరిపడి తలకు తీవ్ర గాయం కావడంతో




అక్కడే చనిపోయాడు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని కందుకూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నేషనల్ హైవే కావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. ఈ ఘటనలో కర్ణాటకకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.. ఈ మేరకు కేసు నమోదు చేశారు. పాపం హైదరాబాద్‌కు ఉపాధి కోసం వెళుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది.సింగరాయకొండ గురుకుల పాఠశాల దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ చనిపోయారు. కొండపి మండలం కె ఉప్పలపాడుకు చెందిన గుంజి వెంకట రత్నమ్మ సింగరాయకొండ వచ్చారు. అయితే గురుకుల పాఠశాల దగ్గర ఆమెకు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ఒంగోలులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.. అక్కడ చికిత్సపొందుతూ ఆమె ప్రాణాలు కోల్పోయింది. ఇలా వరుస రోడ్డు ప్రమాదాలలో జనాలు చనిపోగా.. పలువురికి గాయాలు అయ్యాయి. ఈ మూడు రోడ్డు ప్రమాదాలు సింగరాయకొండకు సమీపంలోనే జరిగాయి.

# 5 పాక్ యుద్ధ విమానాలు కూల్చేశాం..

## ఆపరేషన్ సిందూర్ గురించి ఎయిర్‌ఫోర్స్ చీఫ్ సంచలన విషయాలు




అమరావతి :ఆపరేషన్ సిందూర్ గురించి.. తాజాగా భారత వైమానిక దళాధిపతి సంచలన విషయాలు వెల్లడించారు. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా.. పాకిస్తాన్‌కు చెందిన ఐదు ఫైటర్ జెట్లను.. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూల్చేసిందని వెల్లడించారు. అంతేకాకుండా ఆ ఆపరేషన్‌లో పాకిస్తాన్‌కు భారీ నష్టం వాటిల్లినట్లు స్పష్టం చేశారు. ఇక ఈ ఆపరేషన్ సిందూర్ సక్సెస్ కావడానికి.. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న ఎస్-400 రక్షణ వ్యవస్థలు ఉపయోగపడినట్లు వివరించారు. భారత్ దాడులతో పాక్ ఎయిర్‌ఫోర్స్‌కు కోలుకోలేని దెబ్బ తగిలిందని వెల్లడించారు.%జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యాటకులను పొట్టనపెట్టుకున్న ఘటనకు ప్రతీకారంగా.. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ విరుచుకుపడి ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లినట్లు భారత వైమానిక దళం అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ కీలక విషయాలు వెల్లడించారు. తాజాగా కర్ణాటక రాజధాని బెంగళూరులో జరిగిన 16వ ఎయిర్ చీఫ్ మార్షల్ ఎల్ఎం కాత్రే స్మారక ఉపన్యాసంలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ సంచలన వివరాలను తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా చేపట్టిన సైనిక చర్యలో మొత్తం 5 పాకిస్తానీ యుద్ధ విమానాల తోపాటు.. ఒక భారీ విమానాన్ని కూల్చివేసినట్లు స్పష్టం చేశారు.ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా గాలిలో ప్రయాణిస్తున్న ఆరు పాకిస్తాన్ విమానాలను ధ్వంసం చేసినట్లు ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ వెల్లడించారు. వీటితోపాటు భూమిపై ఉన్న మరో 2 విమానాలను కూడా భారత వైమానిక దళాలు నాశనం చేసినట్లు తాజాగా వివరించారు. రష్యా నుంచి కొనుగోలు చేసిన అత్యాధునిక ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ వల్లే ఈ కీలక విజయాలు సాధ్యమైనట్లు వెల్లడించారు. ఈ వైమానిక రక్షణ వ్యవస్థ.. పాకిస్తాన్ విమానాలను గుర్తించి.. వాటిని నిర్వీర్యం చేయడంలో ఎంతో ప్రభావవంతంగా పనిచేసిందని గుర్తు చేశారు.ఇక భారత వైమానిక దళం దాడిలో కూల్చివేసిన భారీ విమానం ఒక ఎయిర్‌బోర్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (%ూఔూజా% ) లేదా ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫారమ్ అయి ఉండొచ్చని భావిస్తున్నట్లు భారత వైమానిక దళాధిపతి ఏపీ సింగ్ స్పష్టం చేశారు. ఇలాంటి అత్యంత కీలకమైన విమానాన్ని ధ్వంసం చేయడం వల్ల.. పాకిస్తాన్ ఎయిర్‌ఫోర్స్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.భారత సైన్యం.. పాకిస్తాన్ బహవల్పూర్‌లో ఉన్న జైషే మహ్మద్ హెడ్ క్వార్టర్స్‌ను ధ్వంసం చేశాయని వెల్లడించిన ఏపీ సింగ్.. వాటికి సంబంధించిన శాటిలైట్ చిత్రాలను కూడా చూపించారు. దాడులకు ముందు ఎలా ఉన్నాయో.. దాడులు చేసిన తర్వాత ఆ భవనాలు ఎంతలా ధ్వంసం అయ్యాయో కళ్లకు కట్టినట్లు చూపించారు. ఉగ్రస్థావరాలను పక్కాగా టార్గెట్ చేసుకుని జరిపిన దాడుల్లో.. పక్కనే ఉన్న ఇతర భవనాలకు ఎలాంటి నష్టం జరగకుండా చూసుకున్నట్లు తెలిపారు.జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ వద్ద ఏప్రిల్ 22వ తేదీన జైషే మహ్మద్ ఉగ్రవాదులు జరిపిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం.. దేశవ్యాప్తంగానే కాకుండా పలు దేశాల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వెల్లువెత్తాయి. ఈ పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా.. భారత సైన్యం మే 7వ తేదీన ఆపరేషన్ సిందూర్ మొదలుపెట్టి.. పాకిస్తాన్‌పై విరుచుకుపడింది. ఈ దాడుల్లో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని మొత్తం 9 ఉగ్రవాద శిబిరాలను టార్గెట్ చేసుకుని దాడులు జరిపింది. ఈ దాడుల్లో సుమారు 100 మందికి పైగా టెర్రరిస్ట్‌లను మట్టుబెట్టినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# వాహనదారులకు ఈ విషయం తెలుసా..

పల్నాడు జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు సరికొత్తగా బారికేడ్లకు కెమెరాలు అమర్చారు. కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తూ, ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తిస్తున్నారు. అలాగే, జిల్లాలోని బ్యాంకుల భద్రతపై ఎస్పీ కంచి శ్రీనివాసరావు సమీక్ష నిర్వహించారు. బ్యాంకుల్లో సీసీటీవీ కెమెరాలు, సెక్యూరిటీ సిబ్బంది పనితీరును మెరుగుపరచాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ, హెల్ప్‌లైన్ నంబర్ 1930 గురించి అవగాహన కల్పిస్తున్నారు.బారికేడ్లకు కెమెరాలు ఉంటాయి బాస్.. ఒకవేళ ట్రాఫిక్ రూల్స్ పాటించలేదో దొరికిపోతారు జాగ్రత్త. పల్నాడు జిల్లా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణతో పాటుగా నిఘా కోసం సరికొత్త ఆలోచన చేశారు. బారికేడ్లకు కెమెరాలు పెట్టి, పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తున్నారు. ట్రాఫిక్ కూడళ్లలో బారికేడ్లు ఏర్పాటు చేశారు.. వాటికి సీసీ కెమెరాలు అమర్చారు. దీనివల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని పోలీసులు చెబుతున్నారు. రాష్ట్రంలోనే ఇది మొదటి ప్రయత్నమని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు అంటున్నారు. ఈ కెమెరాలకు విద్యుత్ అందించడానికి సోలార్ ప్లేట్‌లు ఉన్నాయి.. రెండు మైక్‌లు కూడా బిగించారు.కంట్రోల్ రూమ్ నుండి పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలిస్తున్నారు. ట్రాఫిక్ రద్దీ ఎలా ఉంది? ప్రమాదం ఏమైనా జరిగిందా? అని గమనిస్తున్నారు. నరసరావుపేటలోని కలెక్టరేట్ ఎదుట, రద్దీగా ఉండే కూడళ్లలో, రైల్వే స్టేషన్ రోడ్డులో వీటిని ఏర్పాటు చేశారు. ఈ కెమెరాల ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను కూడా గుర్తిస్తున్నారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఇలాంటి 200 బారికేడ్లను ఏర్పాటు చేశారు.పల్నాడు జిల్లాలోని బ్యాంకులు, ఆర్థిక సంస్థల భద్రతా ప్రమాణాలు, నేరాలను అరికట్టడమే లక్ష్యంగా పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు స్థానిక బ్యాంక్ మేనేజర్లు, సెక్యూరిటీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సీసీటీవీ కెమెరాల వినియోగం, సెక్యూరిటీ గార్డ్స్ పనితీరు, అలారం సిస్టమ్స్ డబుల్ లాక్ విధానం వంటి సాంకేతిక భద్రత చర్యలు, అత్యవసర పరిస్థితులలో తీసుకోవాల్సిన చర్యలపై వివరంగా చర్చించి పలు సూచనలు అందించారు.

# మట్టితో అందమైన పూసల దండలు.. భలే ఉన్నాయే, డాక్టర్ గారి అద్భుతమైన ఐడియా

అమరావతి :విజయనగరంలో వృద్ధుల చేతితో తయారైన మట్టి పూసల దండలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. డాక్టర్ ఖలీల్‌బాబు ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఉపాధి కల్పించేందుకు ఈ శిక్షణ ఇస్తున్నారు. భీమిలి, కడియం, ఢిల్లీ నుంచి తెప్పించిన మట్టితో పూసలు తయారు చేసి, వాటిని దేశ విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈ మట్టి పూసలకు మలేషియా, సింగపూర్, అమెరికా వంటి దేశాల నుంచి కూడా ఆర్డర్లు వస్తున్నాయి.మట్టిలో మాణిక్యాలు అని మనం తరచూ ఓ మాట వింటుంటాం.. అయితే మట్టిలో నుంచి పూసల్ని తయారు చేయొచ్చు. అవును మీరు వింటున్నది నిజమే.. మట్టితో రకరకాల పూసలు తయారు చేస్తున్నారు. విజయనగరంలో విభిన్నమైన మట్టి పూసల దండలు తయారవుతున్నాయి. వృద్ధులు వీటిని తయారు చేస్తున్నారు. డా. ఖలీల్‌బాబు అనే వ్యక్తి బాబామెట్ట దగ్గర ఒక వృద్ధాశ్రమాన్ని నడుపుతున్నారు. అక్కడ ఉంటున్న వృద్ధులకు ఉపాధి కల్పించేందుకు ఈ మట్టి పూసల దండల తయారీ శిక్షణ ఇచ్చారు. వివిధ రకాల ఆభరణాలతో కూడిన పూసల దండలు చూసుంటాం.. ఇక్కడ మట్టితో చేసిన పూసల దండలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ మేరకు వృద్ధాశ్రమంలో ఉంటున్న 35 మంది వృద్ధులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ శిక్షణ ప్రారంభించారు. ఈ పూసల దండలు చూడటానికి బావుంటాయి.మట్టి పూసల తయారీకి కావాల్సిన ముడిసరుకును భీమిలి, కడియం, ఢిల్లీ నుంచి తెప్పిస్తున్నారు ఖలీల్‌బాబు. ముఖ్యంగా ఎర్ర మట్టి, బంక మట్టిని ఉపయోగిస్తున్నారు. వృద్ధుల సంక్షేమం కోసం మట్టితో పూసలు, కుండలు చేస్తున్నారన్నారు. వాటిని దేశ విదేశాలకు అమ్ముతున్నారు. వచ్చిన డబ్బును వృద్ధుల కోసమే ఖర్చు చేస్తున్నారు. మొదట మట్టిని మూడుసార్లు జల్లెడ పడతారు.. అందులోని



వ్యర్థాలను తొలగించి ఆ మట్టిని ఓ యంత్రంలో వేసి నీళ్లు కలుపుతారు. దానిని ఓ ముద్దలా చేసిఉండలు చుట్టి పూసలు చేస్తారు. వాటిని బట్టీలో కాల్చి చివరగా సహజ రంగులు అద్దుతున్నారు.ఇక్కడ పూసల దండలతో పాటుగా కుండలు, వంటపాత్రలు, జపమాలలు, వాటర్ బాటిల్స్, ఆట వస్తువులు తయారుచేస్తున్నారు. అంతేకాదు విజయనగరంలో తయారు చేసిన వస్తువులకు చాలా డిమాండ్ ఉంది. ఈ పూసల దండలకు వివిధ రాష్ట్రాలతో పాటు మలేసియా, సింగపూర్, అమెరికా వంటి దేశాల నుంచి ఆర్డర్లు వస్తున్నాయని చెబుతున్నారు. ఈ పూసలతో తయారు చేసిన దండల ధరించిన సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతారు. వీటిని కాటన్ క్లాత్‌తో తుడవాల్సి ఉంటుంది.. నీళ్లు తగలకపోతే మంచిది అంటుంటారు.

# శ్రీవారి భక్తులపై దాడి.. అయ్యో పాపం, ఏం జరిగిందంటే!



అమరావతి : తిరుపతిలో ఆటో ఛార్జీల విషయంలో ప్రయాణికులకు, ఆటో డ్రైవర్లకు మధ్య వివాదం చోటు చేసుకుంది. ఒంగోలుకు చెందిన భక్తులు శ్రీనివాసమంగాపురం వెళ్లడానికి ఆటో మాట్లాడుతుండగా ఛార్జీలపై గొడవ జరిగింది. రాపిడో ఆటోలో ఎక్కువ మంది ఎక్కడంతో ఆటో డ్రైవర్ సమీర్ ప్రశ్నించాడు. దీంతో వాగ్వాదం జరిగి, ఆటో స్టాండ్ అధ్యక్షుడితో సహా డ్రైవర్లు భక్తులపై దాడి చేశారు. పోలీసులు సమీర్‌ను అరెస్ట్ చేసి, ఆటోను సీజ్ చేశారు.తిరుమల శ్రీవారి భక్తులపై తిరుపతిలో ఆటో డ్రైవర్లు దాడికి దిగిన ఘటన కలకలం రేపింది. ఒంగోలుకు చెందిన భక్తులు ఆటో ఛార్జీలపై ప్రశ్నించడంతో ఈ ఘటన జరిగింది. ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన శ్రీవారి భక్తులు శుక్రవారం రైలులో తిరుపతికి వచ్చారు. స్టేషన్ బయట ఆటో డ్రైవర్ సమీర్ దగ్గరకు వెళ్లారు.. శ్రీనివాసమంగాపురం, శ్రీవారి మెట్టుకు వెళ్లాలని చెప్పారు. ఆటో డ్రైవర్ సమీర్ రూ.800 అవుతుందని చెప్పాడు. 'అంత డబ్బుతో ఒంగోలుకు వెళ్లి రావచ్చు' అన్నారు భక్తులు. అయితే ఈలోపు భక్తులు ర్యాపిడోలో ఆటోను బుక్ చేసుకున్నారు.ఆ ఆటోలో పరిమితికి మించి భక్తులు ఎక్కడంతో గొడవ జరిగింది. ఆ ఆటోలో 8 మంది ఎక్కడంతో.. గమనించిన ఆటో డ్రైవర్ సమీర్.. 'అంత మందిని ఎలా ఎక్కిస్తావు?' అని ప్రశ్నించారు. 'మాకు లేని ఇబ్బంది మీకెందుకు' అని భక్తులు అన్నారు. ఆటో డ్రైవర్ సమీర్, రాపిడో ఆటో డ్రైవర్ మధ్య వాగ్వాదం జరిగింది. భక్తులు సర్ది చెప్పబోయినా గొడవ సద్దుమణగలేదు. మాటా మాట పెరిగింది.. భక్తులపై, ర్యాపిడో ఆటో డ్రైవర్‌పై ఆటో స్టాండ్ అధ్యక్షుడు బాలకృష్ణ, ఇతర డ్రైవర్లు ప్రయాణికులపై దాడి చేశారు. పోలీసులకు సమాచారం అందడంతో వారు.. వారు అక్కడికి చేరుకుని సమీర్‌ను అరెస్ట్ చేసి ఆటోను సీజ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.తిరుమల శ్రీవారి దర్శనం కోసం నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. కొందరు భక్తులు అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గం, శ్రీనివాసమంగాపురం వెళ్లేందుకు ఆటోలను ఆశ్రయిస్తుంటారు. బస్సులు ఉన్నా సరే కొందరు ఆటోల్లోనే వెళుతుంటారు. అందుకే రైల్వే స్టేషన్, బస్టాండ్ బయట ఆటోలు అందుబాటులో ఉంటాయి. అయితే భక్తులపై ఆటో డ్రైవర్లు దాడి చేయడం కలకలం రేపింది. పాపంతిరుమల శ్రీవారిని దర్శించుకోడానికి వస్తే భక్తులపై దాడి చేయడం హాట్‌టాపిక్ అయ్యింది. చిన్న వాగ్వాదంతో మొదలై ఆ పరిస్థితులు దాడిచేసే వరకు వెళ్లింది

# జగన్ సర్కార్ ఫిష్ ఆంధ్ర షాపుల్ని ఇలా వాడేస్తున్నారు.. వామ్మో వీళ్ల తెలివికి, కొత్త ఐడియా

అమరావతి : గత ప్రభుత్వ హయాంలో కాకినాడ జిల్లాలో 'ఫిష్ ఆంధ్ర' పేరుతో సముద్ర ఉత్పత్తుల అమ్మకాల కోసం షాపులు ఏర్పాటు చేశారు. రాయితీపై ఇచ్చిన ఈ షాపులను కొందరు ఇతర వ్యాపారాలకు మార్చేశారు. ప్రస్తుతం చాలా దుకాణాల్లో టీ కొట్టులు, సెలూన్లు, జిరాక్స్ సెంటర్లు వెలిశాయి. రాయితీ పొందిన తర్వాత షాపుల్ని నిర్వహించకపోతే చర్యలు తీసుకుంటామని మత్స్యశాఖ అధికారులు హెచ్చరించారు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.%ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో షాపులు ప్రారంభించింది. ఆ షాపుల్లో చేపలు, రొయ్యలు, పీతలు వంటివి విక్రయించారు. గత ప్రభుత్వ హయాంనాటి ఈ షాపులు ప్రస్తుతం టీ కొట్టులుగా, జిరాక్స్ సెంటర్లుతో పాటూ సెలూన్లు, చిన్న హోటల్స్‌గా మారాయి. ఫిష్ ఆంధ్ర పథకం ద్వారా సముద్ర ఉత్పత్తులను అమ్మేందుకు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల విలువైన యూనిట్లు ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం, ఇతరులకు 40 శాతం రాయితీ ఇచ్చారు. అయితే కాకినాడ జిల్లాలో ఈ షాపుల్ని మార్చేసి వేరే వ్యాపారాలు చేస్తున్నారట.చేపల అమ్మకాలతో




సంబంధం లేని వారికి యూనిట్లు కేటాయించడంతో రాయితీ పొందిన తర్వాత వాటిని పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం 90 శాతం దుకాణాల్లో చేపల ఉత్పత్తులు అమ్మడం లేదని చెబుతున్నారు. చాలా మంది ఇతర వ్యాపారాలు చేస్తున్నారట.. ప్రజలు చేపల కోసం దూరం వెళ్లాల్సి వస్తోంది అన్నారు. కాకినాడ జిల్లాలో కొన్నిచోట్ల ఫిష్ ఆంధ్ర షాపును ఇప్పుడు సెలూన్ షాపు ఉందట. మరో చోట ఫిష్ ఆంధ్ర షాపులో టీ కేఫ్ నడుస్తోందట.కొన్ని చోట్ల టీటైం, ఐస్ పార్లర్‌గా మార్చారట. మరో చోట ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌గా మార్చేశారట. కొన్ని షాపుల్ని జిరాక్స్ సెంటర్ ఏర్పాటు చేశారట. కాకినాడలో 'ఫిష్ ఆంధ్ర' షాపుల్ని యువతకు స్వయం ఉపాధి కోసం కేటాయించారు. అయితే వాటిని కొందరు సరిగా నిర్వహించడం లేదని మత్స్యశాఖ అధికారులు చెబుతున్నారు. రాయితీ పొందిన తరువాత షాపుల్ని నిర్వహించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం వాటిని పరిశీలిస్తామన్నారు.గత ప్రభుత్వ హయాంలో కేటాయించి ఈ ఫిష్ ఆంధ్ర షాపుల్ని కొంతకాలం నిర్వహించారు.. తర్వాత వాటిని మూసివేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ షాపుల్లో వేరే, వేరే వ్యాపారాలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అయితే ప్రభుత్వం రాయితీ ఇచ్చిన ఈ షాపుల్లో వేరే వ్యాపారాలు చేయడం సరికాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది చూడాలి.

# రాఖీ పండుగ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు..



న్యూఢిల్లీ : హిందువులు జరుపుకునే పండగలలో రాఖీ పండగ ఒకటి. ఈ రోజు రాఖీ పండగని దేశ వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. తోబుట్టువుల మధ్య బంధాన్ని బలోపేతం చేయడంలో ఈ పండుగ ప్రాముఖ్యత నొక్కి చెబుతూ ప్రధాని మోడీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోదరుడు, సోదరీమణుల మధ్య బంధాన్ని బలోపేతం చేయడంలో ఈ పండుగ ప్రాముఖ్యతను ఆయన తన సందేశంలో ప్రస్తావించారు.అమిత్ షా కూడా దేశ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దీనితో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా దేశ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఇది సోదరులు, సోదరీమణుల మధ్య ప్రేమ, విశ్వాసం, భద్రతల అవినాభావ బంధానికి ప్రతీక. రక్షా బంధన్ అనే పవిత్ర పండుగ సందర్భంగా దేశ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఉత్సాహానికి మూలంగా మారాలని తాను దేవుడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు.సోదర–సోదరీమణుల ప్రేమకు ప్రతీక అదేవిధంగా దేశ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా రాఖీ పండగ సందర్భంగా శుభాకాంక్షలను సోషల్ మీడియా వేదికగా చెప్పారు. రక్షా బంధన్ శుభ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు. ఈ పండుగ రాఖీ.. రక్ష పవిత్రతకు చిహ్నం మాత్రమే కాదు, మన సోదరీమణుల గౌరవం, భద్రత, ఆనందం, శ్రేయస్సు పట్ల మన నిబద్ధతకు చిహ్నం కూడా. సోదర–సోదరీమణుల ప్రేమకు ప్రతీక అయిన ఈ పండుగ మనలోని రక్షణ స్ఫూర్తిని బలోపేతం చేయుగాక అని దేవుడికి ప్రార్థించారు.'క్విట్ ఇండియా ఉద్యమం'లో పాల్గొన్న వారికి నివాళులు ఈ రోజు రాఖీ పండగతో పాటు క్విట్ ఇండియా ఉద్యమం 83వ వార్షికోత్సవం కూడా.. ఈ సందర్భంగా ఈ ఉద్యమంలో పాల్గొన్న వారికి ప్రధానమంత్రి మోడీ నివాళులర్పించారు. వారి ధైర్యం దేశభక్తి అనే జ్వాలను వెలిగించిందని.. ఇది స్వేచ్ఛా అన్వేషణలో లెక్కలేనన్ని మందిని ఏకం చేసిందని అన్నారు. "బాపు స్ఫూర్తిదాయక నాయకత్వంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న ఆ ధైర్యవంతులందరినీ జీవితాంతం కృతజ్ఞతతో గుర్తుంచుకుంటామని చెప్పారు. ఈ ఉద్యమంలో పాల్గొని ధైర్యాన్ని, దేశభక్తి జ్వాలను వెలిగించి స్వాతంత్ర్యం కోసం దేశ ప్రజలను ఏకం చేసిన వారందరికీ నివాళులర్పించారు.

# 9 సంవత్సరాలు బోధించిన శిష్యురాలితో అదృశ్యమైన మౌల్వీ..



ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్ నగర్‌లో దారుణం వెలుగులోకి వచ్చింది. ఒక మౌల్వీ తన సొంత మదర్సాలో చదువుతున్న విద్యార్థినితో ప్రేమలో పడ్డాడు. అతను ఆమెకు ట్యూషన్ కూడా చెప్పేవాడు. తరువాత, వారిద్దరూ అకస్మాత్తుగా అదృశ్యమయ్యారు. మొదట మౌల్వీ విద్యార్థినితో పారిపోయాడని భావించారు. కానీ నిజం బయటకు వచ్చి, అందరూ షాక్ అయ్యారు. దీంతో పోలీసులు మౌల్వీని అరెస్టు చేశారు.జహంగీర్‌గంజ్ పోలీస్ స్టేషన్ ప్రాంతానికి చెందిన మాజీ ప్రధాన్ కుమార్తె పట్టపగలు కిడ్నాప్‌కు గురైంది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కేసును ఛేదించారు. కానీ కథ వేరేలా మారింది. ఆ విద్యార్థిని తన ఇష్టానుసారం తన ప్రేమికుడితో పారిపోయింది. అయితే, కుమార్తెను కిడ్నాప్ చేశారని కుటుంబ సభ్యులు భావించారు. పోలీసుల దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చింది.సంత్ కబీర్ నగర్ జిల్లాలోని ఘంఘాటా పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని పోఖ్రా భిత్వా గ్రామానికి చెందిన నిసార్ ఖాన్ దశాబ్దాలుగా జహంగీర్‌గంజ్ ప్రాంతంలోని ఒక మదర్సాలో బోధించేవాడు. అదే మదర్సాలో చదివిన మాజీ ప్రధాన్ కుమార్తె కూడా వచ్చేది. అతను ఆమెకు ట్యూషన్ కూడా చెప్పేవాడు. ట్యూషన్ చెప్పడానికి ఆమె ఇంటికి వెళ్లేవాడు. 9 సంవత్సరాలుగా, నిసార్ ఖాన్ ఆ విద్యార్థినికి ఆమె ఇంట్లో ట్యూషన్ చెప్పేవాడు.ట్యూషన్లు బోధిస్తున్నప్పుడు, నిసార్ ఖాన్ మాజీ ప్రధాన్ కుమార్తెకు దగ్గరయ్యాడు. ఆ విద్యార్థి మౌల్వీ సాహబ్‌తో కూడా ప్రేమలో పడ్డాడు. వారి ప్రేమ ఎంతగా పెరిగిందంటే, గురు శిష్యుల పవిత్రమైన, గౌరవప్రదమైన సంబంధాన్ని కూడా పట్టించుకోలేదు. గురువారం (ఆగస్టు 7), వారిద్దరూ అకస్మాత్తుగా అదృశ్యమయ్యారు. గురువు నిసార్ ఖాన్ మాజీ ప్రధాన్ కుమార్తెతో పరారీలో ఉన్నాడని వార్తలు వ్యాపించాయి. మాజీ ప్రధాన్ తన కుమార్తెను కిడ్నాప్ చేసినట్లు కేసు నమోదు చేశాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిని కనుగొన్నారు.ఈ కేసు వివరాలను అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్యామ్ దేవ్ మీడియాకు వివరించారు. విద్యార్థిని కిడ్నాప్ చేయలేదని, ఆమె తన ఇష్టానుసారం మౌల్వీతో పారిపోయిందన్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నామన్నారు. మరోవైపు, మౌల్వీ చర్యల కారణంగా మొత్తం ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# రాష్ట్రంలో కొత్త భవన నిర్మాణ నిబంధనలు.. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం



హైదరాబాద్: తెలంగాణలో నిర్మాణ రంగం రూపురేఖలు మారనున్నాయి. కొత్త భవన నిర్మాణ నిబంధనలు రాబోతున్నాయి. పాత నిబంధనల్లోని లొసుగులను సరిదిద్దేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. దేశవిదేశాల్లోని ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి.. సరికొత్త మార్గదర్శకాలను రూపొందించేందుకు నిపుణుల కమిటీ వేసింది.తెలంగాణ రాష్ట్రంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, నిర్మాణ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న భవన నిర్మాణ నిబంధనలకు బదులుగా, నూతన, ఆధునిక నిబంధనలను రూపొందించేందుకు కసరత్తు ప్రారంభించింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ అధ్యక్షతన ఇప్పటికే ఒక కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ ఒక కన్సల్టెన్సీని ఎంపిక చేసి, దేశంలోని ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాల్లోని ఉత్తమ విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించింది.తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ, పంజాబ్, కేరళ వంటి రాష్ట్రాలతో పాటు సింగపూర్, జర్మనీ వంటి దేశాల భవన నిర్మాణ నిబంధనలను ఈ కన్సల్టెన్సీ పరిశీలిస్తుంది. ఈ అధ్యయనం ఆధారంగా కన్సల్టెన్సీ మూడు నెలల్లో ప్రభుత్వానికి ఒక సమగ్ర నివేదికను సమర్పించనుంది. ప్రస్తుతం 2012లో జారీ చేసిన జీ.వో 168 నిబంధనలు అమల్లో ఉన్నాయి. అయితే, వాటికి కాలక్రమేణా చేసిన సవరణల వల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని ప్రణాళిక విభాగం గుర్తించింది. ఈ నేపథ్యంలో, 2016లో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తీసుకొచ్చిన కొత్త చట్టాలను కూడా దృష్టిలో ఉంచుకుని, కొత్త నిబంధనలు రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.కొత్త నిబంధనల వల్ల ప్రస్తుతం ఎదురవుతున్న పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ పరిధిలో ప్రస్తుతం సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ, హుడా వంటి వివిధ మాస్టర్ ప్లాన్‌లు అమల్లో ఉన్నాయి. వీటి మధ్య ఉన్న తేడాల వల్ల తలెత్తుతున్న సమస్యలను కొత్త నిబంధనలు పరిష్కరించనున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లకు, వ్యాపార కేంద్రాలకు కలిపి అనుమతులు ఇవ్వడం, ఇతర జోన్లలో ఆ నిబంధనలు వర్తించకపోవడం వంటి సమస్యలు పరిష్కారమవుతాయి. హెచ్‌ఎండీఏ పరిధిలో ఇళ్ల నిర్మాణంతో కలిపి లేఅవుట్‌కు జారీ చేస్తున్న అనుమతుల వల్ల ఎదురయ్యే ఇబ్బందులకు కొత్త నిబంధనలు పరిష్కారం చూపుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.కన్సల్టెన్సీ సిఫార్సుల ఆధారంగా.. ఈ ఏడాది చివరికి 'నిర్మాణ అనుమతులు–2025' పేరుతో కొత్త నిబంధనలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని ప్రణాళిక విభాగం వెల్లడించింది. ఈ కొత్త నిబంధనలు నగర అభివృద్ధిని మరింత క్రమబద్ధం చేసి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు తోడ్పడతాయని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

# ఇక ఆటోమేటిక్ కరెంట్ బిల్లు.. మానవ ప్రమేయం లేకుండానే..!



హైదరాబాద్: ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ మీటర్ రీడింగ్‌లను ఆటోమేటిక్‌గా సేకరించేందుకు కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో 'ఆటోమేటిక్ మీటర్ రీడింగ్' విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది. ఈ విధానం ద్వారా మానవ ప్రమేయం లేకుండా కచ్చితమైన రీడింగ్‌లను సేకరించవచ్చు. దీనివల్ల విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులను గుర్తించి, బిల్లింగ్ ప్రక్రియను వేగవంతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు.ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ మానవ ప్రమేయం లేకుండా ఆటోమేటిక్‌గా మీటర్ రీడింగ్‌ను సేకరించే ఆధునిక విధానం వైపు అడుగులు వేస్తోంది. దీనికోసం కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో 'ఆటోమేటిక్ మీటర్ రీడింగ్' విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తోంది. ఈ నూతన విధానం విజయవంతమైతే.. భవిష్యత్తులో ఈ సాంకేతికతను విస్తరించే అవకాశం ఉంది.ప్రస్తుతం పరిశ్రమలు, గృహ వినియోగదారుల మీటర్ రీడింగ్‌ను వివిధ స్థాయిల అధికారులు, సిబ్బంది స్వయంగా సేకరిస్తున్నారు. ఈ ప్రక్రియలో కొన్ని సార్లు జాప్యం లేదా లోపాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. దీనికి పరిష్కారంగా, ఎన్పీడీసీఎల్ ఏఎంఆర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానంలో, పరిశ్రమల్లోని మీటర్‌కు ఒక ప్రత్యేకమైన ఏఎంఆర్ పరికరం బిగిస్తారు. ఈ పరికరంలో ఉండే 4%+% సిమ్ ద్వారా మీటర్ రీడింగ్ వివరాలు ఎప్పటికప్పుడు వరంగల్‌లోని సెంట్రల్ సర్వర్‌కు చేరుతాయి.విద్యుత్ సరఫరాలో ఏవైనా హెచ్చుతగ్గులు వచ్చినా, సరఫరా నిలిచిపోయినా వెంటనే సెంట్రల్ సర్వర్‌కు సమాచారం అందుతుంది. దీంతో అధికారులు సమస్యను త్వరగా గుర్తించి పరిష్కరించవచ్చు. కరీంనగర్ జిల్లాలో మొత్తం 992 హెచ్‌టీ (హై-టెన్షన్) సర్వీసులు, 750 తక్కువ సామర్థ్యం గల పారిశ్రామిక సర్వీసులు ఉన్నాయి. వీటిలో ఇప్పటికే 25 సర్వీసులకు ఈ %హవీ=% పరికరాలను అమర్చినట్లు ఎస్ఈ మేకల రమేష్ బాబు తెలిపారు. మిగతా సర్వీసులకు కూడా త్వరలో వీటిని బిగించనున్నారు.ఈ కొత్త విధానం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయని అధికారులు పేర్కొంటున్నారు. మానవ ప్రమేయం లేకపోవడం వల్ల రీడింగ్‌లో తప్పులు, అక్రమాలకు ఆస్కారం ఉండదని చెబుతున్నారు. రీడింగ్ సేకరించే ప్రక్రియ వేగవంతం అవుతుందని అంటున్నారు. ప్రతి రీడింగ్ ఖచ్చితంగా నమోదు అవుతుందని.. సకాలంలో బిల్లులు జారీ చేయడానికి వీలవుతుందన్నారు. ఈ సాంకేతికత భవిష్యత్తులో గృహ వినియోగదారులకు కూడా అందుబాటులోకి వస్తే.. విద్యుత్ వినియోగ పర్యవేక్షణ, బిల్లింగ్ ప్రక్రియలో విప్లవాత్మక మార్పులు వస్తాయని ఉత్తర తెలంగాణ విద్యుత్ అధికారులు భావిస్తున్నారు.

# సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డికి రాఖీ కట్టిన సీతక్క..

హైదరాబాద్: తెలంగాణలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మంత్రి సీతక్క పలువురు మంత్రులకు రాఖీ కట్టి ఆత్మీయ బంధాన్ని చాటుకున్నారు. రాఖీ కట్టిన సీతక్కకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చీర కొనుక్కో అంటూ నోట్ల కట్టను తీసిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆయన మనవడికి కూడా సీతక్క రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఆత్మీయత, అనుబంధాల మధ్య ఘనంగా జరుగుతున్నాయి. రక్షాబంధన్ పురస్కరించుకుని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క.. పలువురు మంత్రులకు రాఖీ కట్టి తమ సోదర బంధాన్ని చాటుకున్నారు. ముఖ్యంగా ఆమె మంత్రుల నివాస సముదాయంలో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రాఖీ కట్టారు.రాఖీ కట్టిన తర్వాత సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సీతక్క తనకు సొంత సోదరిలాంటిదని చెబుతూ తన ఆప్యాయతను వ్యక్తం చేశారు. రాఖీ పండుగ అన్న చెల్లెళ్ల, అక్కా తమ్ముళ్ల బంధాన్ని మరింత దృఢం చేస్తుందని, అందరూ ఆనందోత్సవాల మధ్య ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన జేబులో నుంచి నోట్ల కట్టను తీసి సీతక్కకు ఇచ్చారు. సీతక్క వద్దు అని వారించినప్పటికీ, ఆయన వినకుండా "మంచి చీర కొనుక్కో" అంటూ ఆప్యాయంగా ఆ డబ్బును ఇచ్చారు. ఈ హృద్యమైన సన్నివేశం అక్కడ ఉన్నవారిని ఆకట్టుకుంది.మంత్రి సీతక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సైతం రాఖీ కట్టారు. సీఎం నివాసానికి వెళ్లిన ఆమె.. రేవంత్ రెడ్డితో పాటు ఆయన మనవడికి కూడా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం సతీమణి, కూతురితో కలిసి పాల్గొని కుటుంబ సభ్యులతో కలిసి పండుగను జరుపుకున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు, ప్రజా భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కూడా రాఖీ కట్టారు. ఈ విధంగా రాష్ట్రంలోని కీలక నాయకులతో తన అనుబంధాన్ని చాటుకుంటూ,..రాఖీ పండుగ సందేశాన్ని ఆమె అందరికీ అందించారు.




# పాత టైర్లు కదా అని లైట్ తీసుకోవద్దు.. రూ.లక్షల్లో సంపాదించొచ్చు, ఆ ఫ్యాక్టరీలు ఎక్కడున్నాయంటే

అమరావతి : పాత టైర్లను పనికిరానివిగా తీసిపారేయకండి. వాటితోనూ డబ్బు సంపాదించవచ్చు. టైర్లను చిన్న ముక్కలుగా కట్ చేసి, వేడి చేసి ఆయిల్, కార్బన్, ఇనుమును వేరు చేస్తారు. ఈ ఆయిల్‌ను తారు తయారీలో వాడుతున్నారు. టైర్ల నుంచి వచ్చిన ఇనుమును ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. కార్బన్‌ను సిమెంట్ ఫ్యాక్టరీలకు పంపిస్తారు. ఇలా పాత టైర్లతో లక్షల్లో ఆదాయం పొందవచ్చు. విజయవాడ, విశాఖపట్నంలో టైర్ల పరిశ్రమలు ఉన్నాయి.పాత టైర్లు కదా అని లైట్ తీసుకోవద్దు బాస్.. వీటితో కూడా డబ్బులు సంపాదించొచ్చు. పాత టైర్ల ద్వారా ఆయిల్, కార్బన్, ఇనుము వంటివి తీయొచ్చు. ఏపీలోని విజయవాడ, విశాఖపట్నంలో ఈ టైర్లకు సంబంధించిన పరిశ్రమలు ఉన్నాయి. ఈ ఫ్యాక్టరీలలో టైర్లను చిన్న ముక్కలుగా కట్ చేసి ఇనుమును వేరు చేస్తారు. ఈ టైరు ముక్కల్ని ఒక యంత్రంలో వేసి 250–370 డిగ్రీల ఉష్ణోగ్రతలో వేడి చేస్తారు.. అందులో నుంచి కార్బన్‌ను వేరు చేస్తారు. ద్రవాన్ని కండెన్సర్‌లోకి పంపి చల్లబరుస్తారు.. ఆయిల్ వడకట్టి నిల్వ చేస్తారు.ఈ ఆయిల్‌ను నాణ్యతను బట్టి, మార్కెట్‌లో డిమాండ్‌ను బట్టి లీటర్ రూ.65 వరకు ఉంటుంది.. మూడు వేల లీటర్లకు ఏకంగా రూ.1.95 లక్షల వరకు ఆదాయం వస్తుందట. అదే ఐరన్ అయితే కేజీ రూ.16 చొప్పున కొనుగోలు చేస్తారట.. కార్బన్ కేజీ రూ.6చొప్పున ఆదాయం వస్తుంది అంటున్నారు. ఇలా ఏకంగా లక్షల్లో ఆదాయం సమకూరుతుంది అంటున్నారు. ఈ టైర్ల ప్రాసెస్ చేసే ఫ్యాక్టరీలు విజయవాడ సమీపంలోని ఆటోనగర్‌లో నాలుగు, ఇబ్రహీంపట్నంలో రెండు ఉన్నాయట. విశాఖపట్నంలో ఒకటి, రెండు ఉన్నాయంటున్నారు. ఇలా పాత టైర్లతో వచ్చే కాలుష్యాన్ని నివారించొచ్చు అంటున్నారు.పాత టైర్ల నుంచి తీసిన ఆయిల్‌ను తారు తయారీలో ఉపయోగిస్తున్నారు. తారు తయారీలో డీజిల్‌కు బదులుగా ఈ ఆయిల్‌ను వాడుతున్నారు. డీజిల్ లీటర్ రూ.100కుపైనే ఉంది.. అదే ఈ ఆయిల్ అయితే రూ.65కే వస్తుంది. బెల్లం, అల్యూమినియం పాత్రలు తయారు చేసే బాయిలర్లుకు ఉపయోగిస్తారట. టైర్ల నుంచి వచ్చిన ఇనుమును ఛత్తీస్‌గఢ్, రాయపూర్‌లోని పరిశ్రమలకు ఎగుమతి చేస్తారట. ఇక టైర్ల నుంచి వచ్చిన కార్బన్‌ను సిమెంట్ ఫ్యాక్టరీలకు పంపిస్తారట. కార్బన్‌ను సున్నపురాయి, లేటరైట్‌ను వేడి చేసేందుకు బొగ్గుతో వేస్తారట. మొత్తం మీద పాత టైర్లతో చాలా ఉపయోగాలు ఉన్నాయంటున్నారు.. ఆయిల్, కార్బన్, ఇనుము వంటివ తీసి ఉపయోగిస్తున్నారు. దీంతో ఇటీవల కాలంలో పాత టైర్లతో వ్యాపారం కూడా నడుస్తోందని చెప్పొచ్చు.. కాబట్టి ఈ విషయాన్ని గమనించండి.



# Telangana Cracks Down on Social Media Betting Promotion



...In an assertive stance against the promotion of betting culture, the Telangana government has launched a vigorous campaign, spearheaded by esteemed IPS officer Sajjanar. Known for his public-focused approach, Sajjanar has initiated legal actions against individuals using their social media platforms to encourage betting activities. This crackdown has already seen popular figures like YouTubers Bayya Sunny Yadav and Harsha Sai facing charges laid by the Telangana police for their involvement in promoting betting applications.The Punjagutta police have further expanded this crackdown, booking 11 more social media influencers for similar offenses. Among those implicated are well-known personalities such as anchor Shyamala, Vishnupriya, Supritha, Ritu Chaudhary, Harshasai, Tasty Teja, Pareshan Boys Imran, Kiran Goud, Ajay, Sunny, and Sudheer. These individuals find themselves accused under Sections 318(4) of the BNS, alongside Sections 3, 3(A), and 4 of the Telangana State Gaming Act, and Section 66D of the IT Act, 2008. This legal action underscores the Telangana government's commitment to eradicating the promotion of gambling through social media.The onset of this legal battle against betting promotions on social media platforms stems from the influencers' assertions of earning significant money through gambling. Such claims have had a detrimental effect on the public, enticing many to partake in gambling, thereby risking financial stability and well-being. The government's response to this issue has been swift and decisive, aiming to curb the influence of betting culture among the masses.This campaign against betting is a commendable move by the Telangana government, showcasing their dedication to safeguarding public interests. The legal repercussions faced by the influencers serve as a stern warning to others about the serious consequences of promoting gambling. As the authorities proceed with their actions, it's clear that the drive to dissuade betting is gaining momentum, reflecting the government's firm stance on preserving societal values against the perils of gambling.

# US Customs Under Scrutiny for Targeting Indian Elderly Green Card Holders




In recent developments, the US Customs has been scrutinized for its harsh treatment of Indian elderly citizens at airports, compelling them to relinquish their Green Cards under duress. This practice has raised concerns among legal circles, highlighting a significant overreach by Customs and Border Protection (CBP) officers. Legal professionals emphasize that the authority to revoke a Green Card lies solely with an immigration judge, not with CBP personnel at the airport, suggesting a misuse of power targeting vulnerable seniors.The issue extends beyond mere procedural misconduct. A prevailing advisory among the Indian community, especially for Green Card holders, is to remain within the US for at least six months at a stretch or secure explicit approval for overseas travel. Unfortunately, under the prevailing administrative climate, obtaining such permissions is increasingly challenging. This situation has led to a concerning trend where many Indians are surrendering their Green Cards, driven by the stringent adherence to the six-month residency rule and the fear of unwarranted scrutiny upon their return.Also, the predicament for Green Card holders is exacerbated when they spend time outside the US. While the law identifies absences of more than 180 days as potential grounds for the abandonment of residency status, recent enforcement actions have cast a wider net, impacting even those who have been away for shorter periods. It's crucial for Green Card holders to be vigilant and informed about their rights and the current policies to navigate these trying times effectively."Holders of the Green Card must stay in the US for a minimum of six months, or obtain approval before leaving the country." However, securing such approval has become an uphill battle with the current government's stringent policies. This has resulted in an increasing number of Indians relinquishing their Green Cards, a move that legal experts argue could be avoided with better awareness and preparation.Given the current climate, it's advisable for Indian Green Card holders to limit international travel until the situation stabilizes. The targeted approach towards the elderly and the stringent enforcement of residency requirements underscore a broader issue of policy interpretation and enforcement that could have lasting implications for immigrants.In conclusion, the recent actions by the US Customs, particularly the targeting of Indian elderly and the stringent enforcement of residency rules for Green Card holders, call for a reassessment of travel plans and a deeper understanding of one's rights. Legal advice stresses the importance of not succumbing to pressure at airports and reminds that only an immigration judge has the power to revoke a Green Card. Amidst these challenges, it remains crucial for the Indian community to stay informed and prepared.

# Byocor Artificial Heart Offers New Hope for Heart Failure Patients

In an extraordinary leap in medical science, a titanium metal heart, known as the Byocor artificial heart, has been offering new hope to individuals with severe heart conditions. Remarkably, this device has successfully sustained a person's life for more than 100 days without the need for a human heart transplant immediately. This innovation emerges as a beacon of hope, especially when the availability of donor hearts remains scarce and the need for such organs far exceeds the supply.The Byocor artificial heart represents a significant breakthrough, providing an interim solution for patients awaiting heart transplants. Typically, the only recourse for a failing heart has been a transplant. However, the scarcity of donor hearts makes it a challenging prospect. This technological marvel has been implanted in six individuals worldwide, demonstrating its potential to bridge the gap until a donor becomes available. Notably, a 40-year-old Australian became the pioneer to live outside a hospital environment for over a month with this artificial heart.This device, crafted to mimic the human heart's function, was developed by Australian researcher Daniel Timms in response to his father's severe heart attack in 2001. Drawing inspiration from his father's profession as a plumber, Timms embarked on this innovative journey by utilizing pipes and valves from a hardware store. His dedication over



24 years has culminated in the creation of the Byocor, which has undergone successful animal testing and is now in human trials.The artificial heart's design is a marvel of engineering, featuring a single rotor that uses magnetic forces to float and rotate continuously, ensuring smooth and uninterrupted blood flow. Weighing just 650 grams, it can be accommodated within the chests of adults and children as young as 12 years. Importantly, the device is equipped with a smart controller that adjusts blood flow based on the patient's physical activity, enhancing its functionality and longevity.The implantation of the Byocor heart in the Australian patient marked a historic moment, allowing him to return home and lead a relatively normal life for 105 days. This period provided invaluable insights into how patients adapt to such a device outside the clinical setting. Impressively, the artificial heart functioned effectively without constant medical supervision, a testament to its reliability and potential as a life-saving tool.Paul Janz, who led the surgical team, emphasized the significance of this development, stating, "This device is paving the way for a new history in heart transplant surgery." The success of these implantations underscores the potential of the Byocor artificial heart to serve as an alternative for those lacking donor options or unwilling to endure the lengthy wait for a transplant.Currently, the Byocor artificial heart is not commercially available but shows promise in experimental trials. With an estimated 50,000 people requiring heart transplants annually worldwide and less than 6,000 receiving them, the demand for an alternative solution is urgent. This titanium heart offers a glimmer of hope to those in dire need, potentially revolutionizing the approach to treating severe heart conditions.In conclusion, the development and successful implantation of the Byocor artificial heart mark a significant milestone in medical science. It not only extends the lives of those with failing hearts but also represents a substantial advance in the quest for viable alternatives to heart transplants. As this technology progresses, it holds the potential to save thousands of lives, offering a lifeline to those awaiting a donor heart.

# India needs a smarter approach to crowd management

In India, large gatherings are not rare disruptions. They are the norm. Cricket victories, political rallies, religious festivals, celebrity appearances, airport inaugurations — each can summon thousands, sometimes hundreds of thousands, into open public spaces, often with little formal planning. These crowds reflect India's energy and scale.But they also present a persistent challenge: how to manage such gatherings safely, predictably, and without incident. Recent tragedies have highlighted the cost of poor crowd management. But the solution lies not in stricter enforcement or post-incident inquiry. It lies in something India's governance structures too often overlook: systemic planning. Crowds in India are changing. They no longer assemble only for annual religious rituals or pre-scheduled political events. Instead, many now form spontaneously — mobilised in minutes via social media, often in semi-urban spaces not designed to handle them.They are less hierarchical, more mobile, and more complex to anticipate. Policing such crowds with traditional methods — barricades, loudhailers, baton units — is both inefficient and increasingly inadequate. Frontline officers are experienced but often under-resourced. What is needed is not better policing, but better governance. India would benefit from codifying its approach to mass gatherings into a National Framework for Crowd Management. This would not be a one-size-fits-all mandate but a flexible, tiered system of planning protocols — classified by crowd size, event type, and infrastructure profile. Such a framework could formalise practices that are currently ad hoc. Risk assessments, exit planning, inter-agency co-ordination, and deployment checklists should be standard procedures, not left to individual discretion. Crowd safety should be integrated into disaster management plans and urban planning policies, rather than remaining solely the responsibility of district police officers. At the district level, the introduction of Joint Operations Centres (JOCs) — multi-agency units that co-ordinate planning and response during significant events — could vastly improve efficiency. Police, health services, fire departments, transportation authorities, and municipal bodies should work from a shared playbook with clear lines of authority and command. Technology can also do more of the heavy lifting. Many Indian cities are now equipped with CCTV networks and drone units.These assets, combined with crowd-modelling software and AI-based density tracking, can provide real-time alerts and enable pre-emptive responses. In high-risk events, AI heatmaps can help guide crowd dispersal, monitor entry flows, and identify potential pressure points before they escalate into dangerous situations. However, few police units have access to this technology in a usable, integrated form.The Ministry of Home Affairs could bridge this gap by funding state-level pilot projects through the Modernisation of Police Forces scheme. Partnerships with Indian research institutions and private tech firms could yield homegrown solutions suited to India's unique conditions. Physical infrastructure often determines whether a crowd flows or clogs. India's urban spaces frequently lack adequate signage, multiple exits, or directional guidance for mass movement. Cities should be encouraged, through innovative city programmes or urban development grants, to incorporate crowd-conscious design into their routine infrastructure upgrades. For recurring high-density events, such as pilgrimages or local festivals, temporary modular infrastructure (barricades, elevated walkways, digital signage, and mobile medical units) can be deployed.No system of control is complete without public co-operation. In moments of panic, communication — fast, accurate, and trusted — is critical. Police forces should develop public messaging strategies tailored to event type and local language, using both digital platforms and community networks. In areas with recurring gatherings, citizen engagement, through resident welfare associations, local leaders, and panchayats, can enhance both awareness and compliance. India's police forces learn constantly, but often in isolation. A national repository of After-Action Reports — brief, structured analyses of crowd events — could be maintained by the Bureau of Police Research and Development. Accountability, too, must evolve.

# Indian Rail Reaches Kashmir Heights: A Marvel of Indian Engineering

On a clear June day, draped in marigold flowers and national pride, the Vande Bharat Express began its maiden journey from Shri Mata Vaishno Devi Katra to Srinagar. Flagged off by Prime Minister Narendra Modi, the moment marked more than the launch of a high-speed train. It was the culmination of a century-old dream — one forged in steel, vision, and unyielding resolve. The rail unification of Kashmir with the rest of India is that resolve. It is evident on the happy faces of the people travelling on the train. Train to Kashmir with an ultra-modern travel experience runs on the solid foundation of our engineers. Cutting short the travel time, high-speed Vande Bharat trains are running twice a day, six times a week from both sides. They are not only bringing much-needed push for the local economic development in the valley but are also proving to be a boon for the tourists from across the country. The picturesque journey with ultra-modern comforts in such a short time of three hours vis-à-vis road journey of six to seven hours has truly unified hilly Kashmir with the rest of India in all weathers for us. For decades, Kashmir's story has been told through the lens of conflict and remoteness. It's heartening to see it being rewritten in the language of infrastructure — bridges, tunnels, and rail lines threading their way through the mountains. Coming on the eve of 11 years of Prime Minister Shri Narendra Modi's governance at the centre, the special trains and the connecting link are all set to change the destiny of locals in Kashmir.In its 172-year history of service to the nation, Indian Railways has proudly crossed many important milestones. Generations of dedicated railway men and women have toiled to make connectivity and carriage a daily reality. But to paraphrase a line from an iconic Indian advertisement: Indian Railways doesn't just build tracks-it also knits the fabric of national unity!

**From Isolation to Integration**

Historically, Kashmir's isolation was more than metaphorical — it was geographic and punishingly real. Tucked high in the Himalayas and routinely cut off by snow for days, the region remained distant not just in reach but even in experience. Roads were often treacherous, air travel limited, and full rail connectivity a mirage long promised.A British-era proposal for a Kashmir rail link remained on the drawing board for decades, hindered by complex geopolitical challenges. After countless rounds of deliberations, feasibility studies, technical evaluations, and consultations with both domestic and international experts, the Udhampur-Srinagar-Baramulla Rail Link (USBRL) was officially sanctioned in 1994. While the northern and southern sections progressed steadily and were effectively completed within a decade, the central stretch — from Katra to Banihal — posed an engineering and security challenge of Himalayan proportions. For years, the rail line lingered as two disconnected segments — like outstretched hands reaching across a chasm of mountains. But that chasm symbolised more than just physical terrain. The final push to complete the USBRL project came when the Government declared it a national priority. With firm resolve and cutting-edge technology working in tandem, the project finally saw light at the end of the tunnel — quite literally. As Railway Minister Ashwini Vaishnaw aptly remarked, this was far more than a transportation initiative; it was a nation-building effort.

**Where Steel Defies the Sky**

The USBRL project may well be the



most ambitious rail initiative since Independence. The 272-km stretch between Udhampur and Baramulla snakes through 40 tunnels and over 900 bridges. And at the centre of it all is the record-breaking Chenab Bridge — the tallest railway bridge in the world, standing 359 metres above the riverbed. This marvel of engineering is capable of withstanding wind speeds up to 260 kmph and tremors of seismic zone V. Beside it stands the Anji Khad Bridge, India's first cable-stayed railway bridge, stretching asymmetrically across a valley, anchored by a single pylon and supported by 96 cables.Tunnels, including the 11-kilometre-long T-80 (Banihal-Qazigund) tunnel through the Pir Panjal range, have been carved through fragile rock with a mix of dynamite and human grit. Physical surveys were done on horseback, while drones and satellite imaging provided aerial support. Workers laboured through harsh winters, sudden landslides, and the looming threat of Pak-sponsored terrorist attacks.Today, more than 190 km of tunnels and thousands of tonnes of steel later, the line stands complete — a feat that combines precision engineering with a certain audacity of vision, linking the Valley to the rest of the nation in a way that is profoundly symbolic.

**A Train Called Hope**

In many ways, the Vande Bharat Express is not just a train — it is a metaphor. It glides quietly through meadows and valleys, bridging distances both physical and psychological, proclaiming that Kashmir is no longer distant!It has reduced travel time between Srinagar and Katra to just over three hours, down from nearly six. What was once a treacherous road journey through landslide-prone hairpin bends and unpredictable weather, is now a smooth ride through tunnels and bridges that defy belief. It connects not only cities, but lives. Children in far-off villages are now talking about universities in Jammu and Delhi. Local artisans, apple growers, and carpet weavers now see their goods reaching markets beyond the valley — fresher, faster, further. "Where there were once checkpoints and delays," said a young shopkeeper in Srinagar, "there is now the sound of a train. It feels like we're no longer waiting for the rest of the country to arrive — we are moving with it."

**A New Journey, Still Unfolding**

This is not to suggest that one train will solve Kashmir's complex problems. Infrastructure cannot erase history or immediately heal wounds —security concerns will need addressing yet. But it can open doors — both literal and symbolic. And it can lay the groundwork for integration that is economic, social, and, ultimately, emotional.What began as a dream on drawing boards in colonial offices has become a reality on steel rails blending with Himalayan rock. The rail line to Kashmir is the story of a country that refused to be daunted by terrain, terror, or time. From mountain shadows to sunlit stations, a new journey has begun!










## టీమిండియాకు గుడ్ న్యూస్.. ఆసియా కప్‌కు ముందు స్టార్ క్రికెటర్ రీఎంట్రీ!



టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్. టీ20 ఫార్మాట్‌లో భారత జట్టు కెప్టెన్, స్టార్ బ్యాటర్ అయిన సూర్య కుమార్ యాదవ్ ఇటీవల గాయపడిన తర్వాత మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టాడు. స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ కారణంగా కొంతకాలంగా క్రికెట్‌కు దూరంగా ఉన్న సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం తిరిగి నెట్స్‌లో బ్యాటింగ్ సాధన ప్రారంభించాడు. ఈ పరిణామంతో సూర్యకుమార్ యాదవ్ త్వరలోనే భారత జట్టులో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.జూన్‌లో తన స్పోర్ట్స్ హెర్నియా గాయానికి సూర్యకుమార్ యాదవ్ సర్జరీ చేయించుకున్నాడు. ఈ గాయంపై సలహా కోసం సూర్యకుమార్ యాదవ్ జర్మనీకి వెళ్లి, జూన్ 25న అక్కడ సర్జరీ చేయించుకున్నాడు. సర్జరీ తర్వాత ఇండియాకు వచ్చిన సూర్యకుమార్ యాదవ్.. ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ పరీక్షలు, రిహాబిలిటేషన్ ప్రక్రియలో ఉన్నాడు. ఇటీవల సూర్యకుమార్ యాదవ్ బ్యాట్‌తో ప్రాక్టీస్ చేస్తున్న ఒక వీడియోను తన సోషల్ మీడియాలో షేర్ చేశాడు. "నాకు ఇష్టమైన పనిని మళ్లీ చేయడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అంటూ తన ఉత్సాహాన్ని పంచుకున్నాడు.సెప్టెంబర్ 9 నుంచి యూఏఈలో ప్రారంభం కానున్న ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో భారత జట్టుకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ వ్యవహరించాలి. సూర్య ప్రాక్టీస్ ప్రారంభించడంతో ఆసియా కప్‌లో అతని భాగస్వామ్యంపై ఆశలు చిగురించాయి. ఈ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ రెండు జట్లు సెప్టెంబర్ 14న దుబాయ్‌లో తలపడనున్నాయి. సూర్యకుమార్ యాదవ్ వంటి కీలక ఆటగాడి రాక టీమిండియాకు బలాన్ని ఇస్తుంది.ముంబై ఇండియన్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించే ఈ స్టార్ బ్యాటర్‌కు స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ జరగడం ఇది రెండోసారి. గతంలో 2024 జనవరిలో కూడా అతనికి ఇదే సర్జరీ జరిగింది. ఈ తాజా పరిణామాల నేపథ్యంలో అతను ఆసియా కప్‌లో ఆడేందుకు ఎంతవరకు ఫిట్‌గా ఉంటాడనే విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## మళ్లీ మైదానంలోకి కోహ్లీ!



టీమిండియా రన్ మెషీన్‌గా పేరు పొందిన విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటనకు ముందు తన శిక్షణను ప్రారంభించాడు. టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత విరాట్ కోహ్లీ కేవం వన్డే, ఐపీఎల్‌పై మాత్రమే దృష్టి సారిస్తున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు సన్నద్ధమయ్యే క్రమంలో కోహ్లీ తన ప్రాక్టీస్‌ను లండన్‌లో మొదలుపెట్టాడు. గుజరాత్ టైటాన్స్ జట్టు అసిస్టెంట్ కోచ్ నయీమ్ అమీన్ పర్యవేక్షణలు కోహ్లీ ఈ శిక్షణ తీసుకున్నాడు.విరాట్ కోహ్లీ తన శిక్షణా సెషన్‌కు సంబంధించిన ఒక ఫోటోను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశాడు. ఆ పోస్టులో "సహాయం చేసినందుకు ధన్యవాదాలు బాయ్.. మిమ్మల్ని కలవడం ఎప్పుడూ ఆనందంగా ఉంటుంది." అంటూ నయీమ్ అమీన్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. అమీన్ కూడా కోహ్లీ పోస్ట్‌ను తన అకౌంట్‌లో రీ-షేర్ చేస్తూ.. "మిమ్మల్ని కలిసినందుకు సంతోషంగా ఉంది, బ్రదర్! త్వరలో మళ్లీ కలుద్దాం." అని పేర్కొన్నాడు.కోచ్ నయీమ్ అమీన్ బర్క్ షైర్, బకింగ్‌హామ్‌షైర్, లండన్‌లలో 'మైటీ విల్లో అకాడమీ'ని నిర్వహిస్తున్నారు. గతంలో ఆయన సన్‌రైజర్స్ హైదరాబాద్ కోచింగ్ స్టాఫ్‌లో కూడా పనిచేశారు. విరాట్ కోహ్లీతో పాటు భారత ఫాస్ట్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కూడా గతంలో అమీన్ అకాడమీలో శిక్షణ తీసుకున్నాడు.కోహ్లీ తన టెస్ట్, టీ20 కెరీర్‌కు వీడ్కోలు పలికిన తర్వాత, ప్రస్తుతం కేవలం వన్డే ఫార్మాట్, ఐపీఎల్ మ్యాచ్‌లపైనే దృష్టి పెట్టాడు. ఇప్పటివరకు 302 వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో 14,181 పరుగులు సాధించాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2025 ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌పై 43 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) జట్టు తమ తొలి ట్రోఫీని గెలవడంలో కీలక పాత్ర పోషించాడు.కోహ్లీ ఆటను చూడాలని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే వారు అక్టోబర్ వరకు వేచి ఉండాల్సి ఉంటుంది. వాస్తవానికి భారత్ ఆగస్టులో బంగ్లాదేశ్‌తో మూడు వన్డేలు ఆడాల్సి ఉంది. కానీ బీసీసీఐ, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు పరస్పర అంగీకారంతో ఈ సిరీస్‌ను సెప్టెంబర్ 2026 వరకు వాయిదా వేశారు.టెస్ట్, టీ20లకు దూరంగా ఉన్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, అక్టోబర్‌లో ఆస్ట్రేలియాలో జరిగే వన్డే సిరీస్‌తో మళ్ళీ భారత జట్టులోకి రానున్నారు. ఈ సిరీస్ అక్టోబర్ 19, 23, 25 తేదీలలో పెర్త్ స్టేడియంలో ప్రారంభమవుతుంది.

## లోకేష్ కనగరాజ్ ఎందుకు ఇంత స్పెషల్..!



కోలీవుడ్‌లోనే కాకుండా దేశం మొత్తం అన్ని భాషల ప్రేక్షకుల్లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్. ఒక యూనివర్స్ ను క్రియేట్ చేసుకుని సినిమాలను రూపొందిస్తున్న లోకేష్ కనగరాజ్ ఈనెల 14న కూలీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా రూపొందిన 'కూలీ' సినిమా బాక్సాఫీస్‌ను షేక్ చేయడం ఖాయం అనే నమ్మకంను ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు. సూపర్ స్టార్ సినిమా అయినప్పటికీ లోకేష్ కనగరాజ్ సినిమా కావడం వల్లే ఈ స్థాయి బజ్ క్రియేట్ అయిందని చెప్పడంలో అతిశయం లేదు. కేవలం లోకేష్ కనగరాజ్ కోసం సినిమాను చూడాలని ఎదురు చూస్తున్న వారు చాలా మంది ఉన్నారు.కోలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ ఈ సినిమా భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. టాలీవుడ్‌లో ఈ సినిమా ఏకంగా ఎన్టీఆర్ మూవీ వార్ 2 నే ఢీ కొట్టబోతుంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన గత చిత్రాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. అందుకే ఈ సినిమాపై కూడా తెలుగు ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. కూలీ సినిమాకు ఈ స్థాయి బజ్ క్రియేట్ కావడానికి లోకేష్ కనగరాజ్ ప్రధాన కారణం. ఆయన సినిమా సినిమాకు తన స్థాయిని పెంచుకుంటూ పోతున్నాడు. కూలీ సినిమాకు ముందు ఖైదీ, మాస్టర్, విక్రమ్, లియో ఇలా అన్ని సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. అంతే కాకుండా లోకేష్ కనగరాజ్ తన ప్రతి సినిమాను చాలా తక్కువ సమయంలోనే పూర్తి చేస్తాడు. అందుకే ఆయన ఇండస్ట్రీలో అడుగు పెట్టి తక్కువ కాలమే అయినా అప్పుడే ఏడు సినిమాలను పూర్తి చేశాడు.లోకేష్ కనగరాజ్ మరో రెండు మూడు సినిమాలకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేసి రెడీగా పెట్టాడు. సినిమాలు చేసేందుకు లోకేష్ కనగరాజ్ ఏ స్థాయి స్పీడ్‌గా ఉంటాడో ఈ లెక్కలు చూస్తే అర్థం అవుతుంది. ఆయన నుంచి మరిన్ని సినిమాలు మరింత స్పీడ్‌గా వచ్చే అవకాశం ఉండేది. కానీ ఆయన నుంచి వచ్చిన సినిమాలకు హీరోలు సహకరించడం లేదు. ఆయనకు అనుకూలంగా హీరోలు డేట్లు ఇస్తే ఏడాదికి రెండు మూడు సినిమాలు వచ్చే అవకాశం ఉంది. సూపర్ స్టార్ రజనీకాంత్‌తో పాటు నాగార్జున, ఆమీర్ ఖాన్, సౌబిన్ ఇలా ఎంతో మంది స్టార్స్, సూపర్ స్టార్స్ ఉన్నప్పటికీ కూలీ సినిమాను తాను అనుకున్నట్లుగా తక్కువ సమయంలోనే పూర్తి చేసి తన సత్తా చాటాడు.ఈ దర్శకుడు తన ప్రతి సినిమాను బడ్జెట్ పరిధిలో రూపొందించడంతో పాటు, తక్కువ రోజుల్లోనే వర్క్ ముగిస్తాడు. కూలీ సినిమాను 150 రోజుల లోపు వర్కింగ్ డేస్ తో పూర్తి చేయడం జరిగింది. ఇక సూపర్ స్టార్ విజయ్ లియో సినిమాను 120 రోజుల్లో పూర్తి చేసినట్లు సమాచారం. మాస్టర్ సినిమా సైతం చాలా తక్కువ సమయంలోనే పూర్తి చేయడం జరిగింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన ప్రతి సినిమా కూడా చాలా తక్కువ వర్కింగ్ డేస్‌లోనే పూర్తి చేయడం జరిగింది. అందుకే లోకేష్ కనగరాజ్ చాలా స్పెషల్ అంటారు.వంద రోజుల లోపు సినిమాలు చేసి కూడా సూపర్ హిట్ చేసిన ఘనత లోకేష్ కనగరాజ్ సొంతం. అందుకే సౌత్ సినిమా ఇండస్ట్రీలోనే కాకుండా ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో దర్శకుడిగా లోకేష్ కనగరాజ్ చాలా స్పెషల్‌గా చెప్పుకోవచ్చు. వందల కోట్ల వసూళ్లు సాధించే సినిమాలను చాలా తక్కువ సమయంలోనే లోకేష్ తీయగలడు. ఇతర దర్శకులు వందల కోట్ల బడ్జెట్‌తో, ఏళ్లకు ఏళ్లు సినిమాలు తీస్తూ ఉంటారు. కానీ లోకేష్ మాత్రం ఎంత పెద్ద స్టార్‌తో అయినా ఇలా తీసేస్తాడు. అందుకే లోకేష్ చాలా స్పెషల్.

## బాలయ్య ప్రణాళిక 2026 నుంచి అమల్లోకా!



నటసింహ బాలకృష్ణ కెరీర్ ఆరంభంలో ఏడాది ఆరేడు సినిమాలు రిలీజ్ చేసేవారు. పాత రోజుల్లో మూడు షిఫ్టుల్లో పని చేయడంతోనే రిలీజ్ లు సాధ్యపడేది. కాలక్రమంలో మూడు షిఫ్టుల ట్రెండ్ అన్న ది సీనియర్లతోనే ముగిసిపోయింది. ఇక ఆరు సినిమల రిలీజ్ సంగతైతే? ఇప్పటి జనరేషన్ యువత కైతే తెలియనే తెలియదు. ఏడాదికి ఒక సినిమా రిలీజ్ చేయడమే కానా కష్టంగా మారిన రోజులివి. స్టార్ హీరోలంతా ఇలా సినిమాలు చేయడం వల్ల ఇండస్ట్రీకి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. ఈ విషయంలో హీరోలు కూడా మారాలని చాలా సందర్భాల్లో అనుకున్నారు.బహిరంగ ప్రకటనలు కూడా ఇచ్చారు. కానీ ఏ హీరో ఆచరణని అమలులోకి తీసుకురాలేదు. ప్రకటన కేవలం అక్కడికే పరిమితమైంది. ఏడాదికి ఒక సినిమా రిలీజ్ చేయడం కూడా చాలా మంది హీరోలకు సాధ్య పడటం లేదు. కొంతలో కొంతైనా సీనియర్ హీరోలు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ లాంటి వారే ఉత్తమంగా కనిపిస్తున్నారు. వీళ్లైనంత వేగంగా షూటింగ్ లు పూర్తి చేసి సినిమాలు రిలీజ్ చేయ గల్గుతు న్నారు. మిగతా హీరోలు కూడా ఏడాదికి రెండు సినిమాలైనా రిలీజ్ చేయయగల్గితే పరిశ్రమకు కలిసొస్తుందని...నిర్మాతకు లాభదాయకంగా ఉంటుందని భావించినా అది జరగడం లేదు.దీనికి సంబంధించి నిర్మాతల సంఘం హీరోలతో పలు భేటీలు నిర్వహించినా? అది అక్కడికే పరిమి త మైంది. హీరో ఒక సినిమాకు డేట్లు కేటాయించిన తర్వాత మరో సినిమాకు కాల్షీట్లు ఇచ్చే పరిస్థితి లేకుండా పోతుంది. పాన్ ఇండియా మోజులో పడిన తర్వాత సన్నివేశం పూర్తి భిన్నంగా ఉంది. ఆ సినిమా కోసమే సంవత్సరాల పాటు పని చేస్తున్నారు. మొదలైన పాన్ ఇండియా సినిమా రిలీజ్ అయ్యే వరకూ మరో సిని మాకు కమిట్ అయ్యే పరిస్థితి లేకుండా పోతుంది. 'అఖండ 2' తో బాలకృష్ణ కూడా పాన్ ఇండియా మార్కెట్ లోకి అడుగు పెడుతున్నారు.బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం పాన్ ఇండియాలో భారీ ఎత్తున రిలీజ్ అవుతుంది. అలాగని బాలయ్య ఈ సినిమాకే బాండ్ అవ్వలేదు. ఈ సినిమా సెట్స్ లో ఉండగానే కొత్త కథలు వింటూ వాటిని ఒకే చేస్తున్నారు. అతి త్వరలోనే గోపీచంద్ మలినేనితో బాలయ్య కొత్త ప్రాజెక్ట్ మొదలవుతుంది. ఇంతలోనే బాలయ్య మరో సంచలన నిర్ణయం కూడా తీసుకున్నారు. ఏడాదికి నాలుగు సినిమాలైనా నిర్మా లను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని భావిస్తున్నారు.ఇటీవల కొంత మంది నిర్మాతలు ఆయన్ని కలిసి ఇండస్ట్రీ సమస్యలు సహా తాజా పరిస్థితిని వివరించారు. దీంతో బాలయ్య కూడా సినిమాలు చేసే విధానం మార్చుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే నాలుగు సినిమాల అంశాన్ని వారి వద్ద ప్రస్తావించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. బాలయ్య అంటే మాటకే పరిమితం చేయరు. ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తారు. ఇచ్చిన మాటను వచ్చే ఏడాది నుంచే అమలులోకి తీసుకు రావాలనుకుంటున్నారుట. ఇది నందమూరి అభిమానులకు మంచి శుభవార్తే.

## బర్త్ డే స్పెషల్.. మహేష్- జక్కన్న మూవీ బిగ్ అప్డేట్ ఇదిగో..

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో రూపొందుతున్న %యూవీదీ% 29 సినిమా కోసం వరల్డ్ వైడ్ గా ఉన్న మూవీ లవర్స్ ఎంతో వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ స్టార్ట్ అవ్వగా.. రాజమౌళి ఒక్క అప్డేట్ అంటే ఒక్క అప్డేట్ ఇవ్వలేదు. కనీసం లీక్స్ కూడా చేయడం లేదు.దీంతో అప్డేట్స్ కోసం అభిమానులు, సినీ ప్రియులు వెయిట్ చేస్తున్నారు. అయితే నేడు మహేష్ బాబు బర్త్ డే అన్న విషయం తెలిసిందే. అందుకే నేడు మ్యాసివ్ అప్డేట్ వస్తుందని అంతా




ఆశించారు. మార్నింగ్ నుంచి వెయిట్ చేస్తున్నారు. అదే సమయంలో ఇప్పుడు రాజమౌళి స్పందించారు. మహేష్ బాబు ప్రీ లుక్ ను రిలీజ్ చేశారు.అందులో మహేష్ మెడలో నందికేశ్వరుడి లాకెట్ కనిపించింది. రక్తపు మరకలు కూడా ఉన్నాయి. దీంతో ప్రీ లుక్ అయితే అదిరిపోయిందని, వేరే లెవెల్ లో ఉందని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు. కంప్లీట్ లుక్ కోసం వెయిట్ చేస్తున్నట్లు చెబుతున్నారు. అయితే పూర్తి లుక్ ను నవంబర్ లో రివీల్ చేస్తామని తెలిపారు జక్కన్న.అదే సమయంలో నోట్ కూడా రిలీజ్ చేశారు. తాము సినిమా షూటింగ్ ను రీసెంట్ గా స్టార్ట్ చేశామని తెలిపారు. దాని గురించి మీ ఇంట్రెస్ట్ చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. భారీ స్థాయిలో మూవీ రానుందని వెల్లడించారు. అయితే ఓ ప్రెస్ మీట్ పెట్టడం లేదా ఫోటోస్ తో స్టోరీకి పూర్తిస్థాయిలో న్యాయం చేయలేమన్నారు.సినిమాను భారీ స్థాయిలో రూపొందిస్తున్నామని అంచనాలు పెంచారు. నెవ్వర్ బిఫోర్ అనేలా మూవీ తీస్తున్నామని అన్నారు. అందుకు గాను తమకు అంతా కోపరేట్ చేస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో తన పోస్ట్ కు రాజమౌళి.. #GlobeTrotter అనే హ్యాష్ ట్యాగ్ ను యాడ్ చేశారు. ఆ ట్యాగ్ కూడా ఇప్పుడు వైరల్ గా మారింది.సినిమాలో మహేష్ బాబును ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ప్రయాణించే వ్యక్తిగా రాజమౌళి చూపించనున్నట్లు ఇన్ డైరెక్ట్ గా చెప్పారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మొత్తానికి చాలా గ్యాప్ తర్వాత తొలి అప్డేట్ రావడంతో ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. నెట్టింట ఫుల్ గా ట్రెండ్ చేస్తున్నారు. దీంతో రాజమౌళి పోస్ట్ ఓ రేంజ్ లో వైరల్ అవుతోంది. టాప్ ట్రెండింగ్ లో సందడి చేస్తోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM